# ప్రభాత సమాచారం

https: epaper.
prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ బుధవారం | 16 ఏప్రిల్ 2025 | ■ 12 పేజీలు


# లైన్ క్రాస్ చేయెుద్దు..



■ ఎవరికి ఇష్టం వచ్చినట్లు వారు మాట్లాడితే ఊరుకోం..

■ పార్టీకి ఇబ్బంది కలిగిస్తే.. మీకే నష్టం ■ సోషల్ మీడియా వాడడం లేదు..

■ నెగిటివ్ ప్రచారం చేస్తుంటే ఏం చేస్తున్నారు ■ వీకెండ్ రాజకీయాలు వద్దు

■ మంత్రి పదవులపై అధిష్టానందే ఫైనల్ ■ ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్ క్లాస్

కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్ గట్టి వార్నింగ్ ఇచ్చారు. మంగళవారం రాజధానిలో సీఎల్పీ సమావేశం జరిగింది. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎంపీలు హాజరయ్యారు. ఈ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్యేలకు క్లాస్ పీకినట్లు తెలుస్తోంది. ఒక్క ఎమ్మెల్యే కూడా సోషల్ మీడియాను వాడటం లేదని.. ప్రభుత్వంపై ప్రతిపక్షాలు దుష్ప్రచారం చేస్తుంటే ఎమ్మెల్యేలు ఏం చేస్తున్నారని మండిపడ్డారు. ఇకనైనా ఎమ్మెల్యేలు తీరు మార్చుకోవాలన్నారు. నేతలు ఇష్టమొచ్చినట్టు మాట్లాడితే సహించేది లేదని సీఎం స్పష్టం చేశారు.

# నేడు ఒడిశాలో సింగరేణి
# నైనీ బొగ్గు బ్లాక్ ప్రారంభం

■ మరో విప్లవాత్మక మార్పులకు సింగరేణి శ్రీకారం

■ 13 దశాబ్దాల చరిత్రలో తొలిసారిగా ఇతర రాష్ట్రంలోకి సింగరేణి!

■ గనిని లాంఛనంగా ప్రారంభించనున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

■ గనుల తవ్వకానికి సహకరిస్తాం ■ ఒడిశా సీఎం మోహన్ చరణ్ మాంజీ

■ ఏడాదికి కోటి టన్నుల బొగ్గు ఉత్పత్తి సామర్థ్యం గల అతి పెద్ద గని!

■ ఏటా 10 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తికి అవకాశం

■ గని జీవితకాలం 38 ఏళ్ళు ■ సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ నాయక్ వెల్లడి

■ ప్రభాత సమాచారం, తెలంగాణ ప్రత్యేక ప్రతినిధి

సింగరేణి సంస్థ తన 13 దశాబ్దాల చరిత్రలో తొలిసారిగా ఇతర రాష్ట్రంలో బొగ్గు తవ్వకాన్ని ప్రారంభించనుంది. ఒడిశా రాష్ట్రంలోని అంగూల్ జిల్లాలో సింగరేణి సంస్థకు కేటాయించిన నైనీ బొగ్గు బ్లాక్‌ను నేడు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వర్చువల్‌గా ప్రారంభించనున్నట్లు సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ తెలిపారు. ఇప్పటి వరకు తెలంగాణ రాష్ట్రం వరకే పరిమితమై బొగ్గు గనులు నిర్వహిస్తున్న సింగరేణి ఇప్పుడు నైనీ బొగ్గు బ్లాక్ ద్వారా ఇతర రాష్ట్రాల్లోకి అడుగు పెట్టడాన్ని ఒక చరిత్రాత్మక ఘట్టంగా పేర్కొన్నారు. 2016 మే నెలలో ఈ గనిని కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ సింగరేణికి కేటాయించినప్పటికీ, అన్ని రకాల అనుమతులు సాధించి, గనిలో తవ్వకం ప్రారంభించడానికి 9ఏళ్ల సుదీర్ఘ కాలం నిరీక్షించాల్సి వచ్చింది. చివరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం, భట్టి విక్రమార్క ప్రత్యేక చొరవ చూపుతూ అప్పటి కేంద్ర బొగ్గు శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషిని, ప్రస్తుత మంత్రి కిషన్ రెడ్డిని కలిసి విజ్ఞప్తులు చేశారు. అలాగే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఒడిశా రాష్ట్రంలో ప్రత్యేకంగా పర్యటించి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రితోనూ, సంప్రదింపులు జరిపి గని ప్రారంభానికి మార్గం సుగమం చేశారు. దీంతో సింగరేణీయుల చిరకాల స్వప్నం సాకారమైంది.








6

## క్యాతన్‌పల్లిపై వంతెనపై
## రాకపోకలు షురూ

■ ప్రారంభించిన ఎంపీ, ఎమ్మెల్యే

■ నెరవేరిన దశాబ్దాల కల..

-వివరాలు 2లో

## బడుగుల రాజ్యాధికారం కోసం పోరు






## భూ సమస్యలకు చెక్

■ అటవీ కన్జర్వేషన్ చట్టం ప్రకారమే భూ బదలాయింపులు

■ సమస్యల పరిష్కారానికి గ్రామసభలు, ఫిర్యాదుల స్వీకరణ

■ నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ - వివరాలు10లో

## దుబాయ్‌లో ఇద్దరు తెలంగాణ
## వాసుల దారుణ హత్య

■ విద్వేషంతో నరికి చంపిన పాకిస్తానీ

■ మృతుల్లో ఒకరిది నిర్మల్ జిల్లా, మరొకరిది జగిత్యాల జిల్లా

■ విదేశాంగ అధికారులతో మాట్లాడిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి -10






## జొన్నల కొనుగోళ్లకు గ్రీన్ సిగ్నల్

■ మద్దతు ధరతో కొనుగోలు చేయాలి

■ ఆదిలాబాద్ జిల్లాలో 13 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

■ ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

# పారదర్శకంగా ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు

- క్యాతన్‌పల్లిపై వంతెనపై మొదలైన రాకపోకలు
- ప్రారంభించిన ఎంపీ, ఎమ్మెల్యేలు..
- క్యాతన్‌పల్లి ప్రజల దశాబ్దాల కళ నేడు నెరవేరింది
- చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి..
- పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ









**మంచిర్యాల, ఏప్రిల్ 15 (ప్రభాత సమాచారం)**

ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కొరకు ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమాభివృద్ధి పనులను పారదర్శకంగా అమలు చేస్తూ అర్హులైన లబ్ధిదారులకు పథకాలు ఫలాలు అందించే విధంగా అధికార యంత్రాంగం సమన్వయంతో కృషి చేస్తామని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ అన్నారు. మంగళవారం కాజీపేట-బల్లార్ష సెక్షన్ ఎల్.సి. నం. 57లో జిల్లాలోని రవీంద్రఖని-మంచిర్యాల మధ్య రైల్వే లైన్ 226/16-18 కి.మీ వద్ద నిర్మించిన రైల్వే ఓవర్ బ్రిడ్జ్ను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, చెన్నూర్ ఎమ్మెల్యే వివేకానంద, రోడ్లు-భవనాల శాఖ ఎస్.ఈ. కె.రాము, క్యాతన్ పల్లి మున్సిపల్ కమీషనర్ రాజులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజా సంక్షేమ పథకాలను ఖచ్చితంగా అమలు చేస్తూ పారదర్శకమైన పాలన అందిస్తుందని, రాష్ట్ర అభివృద్ధిలో ప్రతిష్టాత్మకమైన నిర్ణయాలు తీసుకుంటుందని తెలిపారు. ఈ క్రమంలో రామకృష్ణాపూర్, బి-జోన్ ప్రాంత వాసుల చిరకాల వాంఛ రైల్వే ఓవర్ బ్రిడ్జ్‌ను ప్రారంభించడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ రైల్వే ఓవర్ బ్రిడ్జి ద్వారా వాహన రాకపోకలు, ప్రయాణం సులభతరం అవుతుందని అన్నారు. ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టి అమలు చేయడం జరుగుతుందని, సింగరేణి కార్మికుల పెన్షన్ పెంపొందించే దిశగా కృషి చేస్తామని తెలిపారు. ఎన్నికలలో గెలిచిన 3 నెలల్లో వంతెనను ప్రారంభించాలనే ధ్రుడ సంకల్పంతో గుత్తేదారుకి రావలసిన నిధులు, భూ నిర్వాసితులకు అందవలసిన పరిహారం అంశాలను వేగవంతం చేసి పనులు త్వరగా పూర్తి చేసి వంతెన ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. నిరుపేదలకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ఉచితంగా సన్న బియ్యం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 500 రూపాయలకు వంట గ్యాస్ ఇవ్వడంతో పాటు నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించాలనే లక్ష్యంగా రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా 50 వేల రూపాయల నుండి 4 లక్షల రూపాయల వరకు ఆర్థిక సహాయం అందించి రాయితీతో పాటు రుణ సదుపాయం కల్పించడం జరుగుతుందని తెలిపారు. అర్హత గల వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

జిల్లా కలెక్టర్ మట్లాడుతూ రవీంద్రఖని మంచిర్యాల మధ్య గల క్యాతన్పల్లి ప్రాంతంలో రైల్వే ఓవర్ బ్రిడ్జి ప్రారంభించడంతో ప్రజల కష్టాలు తీరనున్నాయని, రాకపోకలు సులభతరం కాగా ప్రయాణం సుఖవంతంగా జరుగుతుందని తెలిపారు. ప్రజల సౌకర్యార్థం అటవీ శాఖ అనుమతులు పొంది జాతీయ రహదారి 363లో ప్రమాద ప్రాంతాలను గుర్తించి రోడ్డు భద్రతా నియమాలలో వాహనదారులకు తెలిసే విధంగా సూచికలు ఏర్పాటు చేయంతో పాటు అతి వేగం వల్ల కలిగే నష్టాలను, రోడ్డు భద్రతా నియమాలు పాటించేలా ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. క్యాతన్ పల్లి పరిధిలోని ఇంటింటికి త్రాగునీరు సరఫరా చేసే విధంగా 27 కోట్ల రూపాయలు డి.ఎం.ఎఫ్.టి., ఇతర నిధుల ద్వారా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ పరిధిలోని లే-అవుట్ కలిగిన భూములలో జరిగే నిర్మాణాలకు మాత్రమే అనుమతులు జారీ చేసి విద్యుత్, నల్లా కనెక్షన్లు అందించడం జరుగుతుందని, మున్సిపల్ ప్రణాళికను అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. నిరుపేదలకు చౌకధరల దుకాణాల ద్వారా ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న సన్నబియ్యంను విక్రయించకుండా లబ్ధిదారులు వినియోగించుకోవాలని తెలిపారు. రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా అర్హత గల నిరుద్యోగ యువత స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు అవకాశం కల్పించడం జరుగుతుందన్నారు. నిరుపేద లబ్ధిదారులకు మాత్రమే ఇండ్లను కేటాయించడం జరుగుతుందని, ఈ క్రమంలో పదవీ విరమణ పొందిన సింగరేణి కార్మికులు తమ పెన్షన్ వివరాలు సమర్పించాలని తెలిపారు. ప్రజాపాలన కార్యక్రమంలో నూతన రేషన్ కార్డు కొరకు అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరుగుతుందన్నారు. ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను 100 శాతం పారదర్శకంగా చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమలో రోడ్లు-భవనాల శాఖ డిఈఈ. సిహెచ్. రమేష్, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.




## దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి

**ఆసిఫాబాద్, ఏప్రిల్ 15 (ప్రభాత సమాచారం)**

కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక కర్షక వ్యతిరేక విధానాలకు నిరసనగా చేపట్టే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎస్టియు భవనంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు దివాకర్ అధ్యక్షతన జిల్లా కార్మిక సంఘాల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐపియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఉపేందర్, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షుడు అల్లూరి లోకేష్, టియుసిఐ జిల్లా కార్యదర్శి తిరుపతి మాట్లాడుతూ... లేబర్ కోడ్స్ ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 20 న చేపడుతున్న దేశవ్యాప్త సమ్మెలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్మికులు ఎన్నో పోరాటాలు త్యాగాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను యధావిధిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. నరేంద్ర మోడీ కార్పొరేట్ల మెప్పు కోసం కార్మిక చట్టాలను కుదించారని ఆరోపించారు. రైతు వ్యతిరేక నల్ల చట్టాలను రద్దుచేసి రైతులకు న్యాయం చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక కర్షక వ్యతిరేక విధానాలను మానుకోవాలన్నారు. సమావేశంలో ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షుడు శంకర్, ఆర్టీసీ రిటైర్డ్ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు మల్లేశం, నాయకులు శంకర్ పాల్గొన్నారు.

# నిప్పు.. ముప్పు.. అప్రమత్తత.. ముందు జాగ్రత్తే మేలు

- కొనసాగుతున్న అగ్నిమాపక వారోత్సవాలు
- ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమాలు



**ఇచ్చోడ, ఏప్రిల్ 15 (ప్రభాత సమాచారం)**

నిప్పును నిర్లక్ష్యం చేస్తే పెనుముప్పు తప్పదు. అసలే ఎండాకాలం.. మండుతున్న ఎండలు.. గ్రామాల్లో మరీ జాగ్రత్తగా ఉండాల్సిన పరిస్థితి. ఈ నేపథ్యంలో ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలంటూ అగ్నిమాపక శాఖ హెచ్చరిస్తున్నది. గోడ పత్రికల ద్వారా విస్తృతంగా ప్రచారం చేస్తూనే మాక్ డ్రిల్స్ వంటివి నిర్వహిస్తూ చైతన్యవంతులను చేస్తున్నది. అగ్ని ఎన్నో విధాలా మనకు ఉపయోగపడుతున్నప్పటికీ.. ఏమాత్రం పొరపాటు చేసినా ప్రాణ, ఆస్తి నష్టానికి దారి తీస్తుందన్నది అక్షర సత్యం. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా ప్రజలకు అవగాహన కల్పించి జాగ్రత్తలపై తీసుకోవాల్సిన చర్యలు.. ప్రమాదంలో ఉన్నవారిని ఏ విధంగా కాపాడాలో సిబ్బంది ప్రత్యక్షంగా చూపిస్తున్నారు. దాంతోపాటు గోడ పత్రికల ద్వారా విస్తృతంగా ప్రచారంచేస్తూ..విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు, మాక్ డ్రిల్స్ వంటి వాటిని నిర్వహిస్తున్నది. దీంట్లో భాగంగా మంగళవారం ఇచ్చోడ మండలంలో కేంద్రంలోని సిరిచెల్మ చౌరస్తా, అంబేద్కర్, కుమ్రంభీం చౌక్‌లలో చిరువ్యాపారులు, దుకాణాల యజమనానులకు అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించారు. అదే విధంగా మార్కెట్ యార్డులో రైతులకు అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఆర్టీసీ బస్టాండ్ వద్ద మాక్‌డ్రిల్ నిర్వహించారు. ప్రమాదం సంభవిస్తే డయల్ 101కు తెలియజేయాలన్నారు. అగ్నిప్రమాదాలు జరగకుండా ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అగ్నిప్రమాద సమయాల్లోనే కాకుండా వరదలు, రోడ్డు, రైలు, భూకంపాల వంటి ప్రమాదాల్లోనూ సంబంధిత శాఖ సేవలను అందిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఇన్‌చార్జీ అగ్ని మాపక శాఖ అధికారి అశోక్, లీడ్ ఫైర్ మెన్ దేవేందర్, ఫైర్‌మెన్‌లు విజయ్ కుమార్, అంజు, అచ్యుత్ రెడ్డి, డీఓపీ శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో తాగునీటి సమస్య లేకుండా చూడాలి

**ఇచ్చోడ, ఏప్రిల్ 15 (ప్రభాత సమాచారం)**

తాగునీటి సరఫరాలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కార్యాచరణ ప్రణాళిక చేపట్టాలని, ఎంపీడీవో లక్ష్మణ్ అధికారులకు సూచించారు. మంగళవారం మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో నెలకొన్న సాగునీటి సమస్యపై మండల పరిషత్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ముందుగా క్షేత్ర స్థాయిలో తాగునీటి సరఫరా పరిస్థితి గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో తాగునీటి సరఫరా అంశం అత్యంత కీలకమైనదని, దీనిని దృష్టిలో పెట్టుకుని తాగునీటి సరఫరా తీరును ప్రతి రోజూ క్షేత్రస్థాయిలో పకడ్బందీగా పర్యవేక్షించాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురు కాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపైన ఉందన్నారు. ఎక్కడైనా నీటి ఎద్దడి తలెత్తితే వెంటనే యుద్ధ ప్రాతిపదికన ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలన్నారు. అవసరమైన చోట చేతి పంపులు, బోరు మోటార్లు, పైప్ లైన్ల మరమ్మతులు వంటివి సకాలంలో చేపట్టి నీటి సరఫరాను పునరుద్ధరించాలన్నారు. సమావేశంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రాకేష్, ఎంపీఓ సత్యానంద్, పంచాయతీ కార్యదర్శి సూర్యప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.



## ఉన్నత లక్ష్యంతో చదవాలి

**జన్నారం, ఏప్రిల్ 15 (ప్రభాత సమాచారం)**

విద్యార్థులు లక్ష్యం పెట్టుకొని చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని, మాజీ ఆసిఫాబాద్ ఆర్టీవో అజ్మీరా శ్యాం నాయక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఉన్న ఏఆర్ఎస్ వికాస్ డిగ్రీ కళాశాలల, అన్యువల్ డే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులకు ఇంటర్ డిగ్రీ దశ చాలా కీలకమైనది అన్నారు. ఐదు సంవత్సరాలు కష్టపడి చదివితే, 65 సంవత్సరాలు సుఖపడవచ్చన్నారు. ఈ ప్రాంతంలో చదివే పిల్లలు పేద పిల్లలే అన్నారు. పేద మద్దతు తరగతి పిల్లలు, తమ తల్లిదండ్రుల ఆశయాలను సాధించడానికి కష్టపడి చదివి మంచి ఉద్యోగాలలో స్థిరపడాలన్నారు. విద్యార్థులు చేసిన నృత్యాలు ఆటలు పాటలు ఎంతగానో అలరించాయి. కార్యక్రమంలో ఏఆర్ఎస్ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్, సతీష్, మోహన్, శ్రవణ్ నాయక్, రాజన్న పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

**పంచాయతీ, గృహ నిర్మాణశాఖ అధికారులతో సమావేశంలో కుమ్రంభీం జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**

**ఆసిఫాబాద్, ఏప్రిల్ 15 (ప్రభాత సమాచారం)**
నిరుపేదలకు గూడు కల్పించాలని ఉద్దేశంతో ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, ఎం. డేవిడ్, సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, ఆర్డిఓ లోకేశ్వరరావు లతో కలిసి మండల ప్రత్యేక అధికారులు, తహసిల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, గృహ నిర్మాణశాఖ అధికారులు, మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, అర్హుల జాబితా ఎంపిక, త్రాగునీటి సరఫరా అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి, వివిధ శాఖల మంత్రులు, ఉన్నత అధికారులతో హైదరాబాద్ లో అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన సమావేశంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన భూభారతి చట్టం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, అర్హుల ఎంపిక, త్రాగునీటి సరఫరాపై సమీక్ష నిర్వహించారని తెలిపారు. ఈ నేపథ్యంలో భూ భారతి నూతన ఆర్ఓఆర్ చట్టం ద్వారా భూ సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని, నూతన చట్టంలోని అంశాలను ప్రతి అధికారి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా పైలెట్ గ్రామాలలో ప్రారంభించిన నమూనా ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, మండలాలలో పైలెట్ గ్రామాలు కాకుండా ఇతర గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల అర్హుల జాబితాను ఇందిరమ్మ కమిటీ సభ్యుల సహకారంతో క్షేత్రస్థాయిలో పరిశీలించాలని, అత్యంత పేదవారిని గుర్తించి, వారికి ప్రాధాన్యత నిస్తూ జాబితా రూపొందించాలని, అనర్హుల వివరాలు జాబితాలో లేకుండా పారదర్శకంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. వేసవిలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తాగునీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలని, మిషన్ భగీరథ పథకంలో నల్లా కనెక్షన్ ద్వారా నీటిని సరఫరా చేయలేని ప్రాంతాలకు వాటర్ ట్యాంకులు, ఇతర ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా నీటి సరఫరా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మిషన్ భగీరథ పథకంలో పైప్ లైన్ లేని గ్రామాలలో ఇండ్ల జాబితా రూపొందించాలని, పథకంలో పైప్ లైన్ లీకేజీ లను గుర్తించి వెంటనే మరమ్మతులు చేపట్టాలన్నారు. మిషన్ భగీరథ, ప్రత్యేక అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, కార్యదర్శులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

## అమ్మ ఆదర్శ పాఠశాలల పరిశీలన

**ఇచ్చోడ, ఏప్రిల్ 15 (ప్రభాత సమాచారం)**
అమ్మ ఆదర్శ పాఠశాలల్లో జరుగుతున్న పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఎంపీడీఓ లక్ష్మణ్ అధికారులకు సూచించారు. మంగళవారం మండలంలోని ఎల్లమ్మగూడ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పథకం కింద జరుగుతున్న పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గడువులోపు ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. స్థానికంగా ఉన్న సమస్యలను ఇప్పటికే గుర్తించామని, దానికనుగుణంగా నిధులు కేటాయించామని తెలిపారు. పాఠశాలలు ప్రారంభమయ్యే నాటికల్లా అన్ని పనులు పూర్తిచేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రతీ గ్రామంలో పాఠశాలల మరమ్మతు పనులు జరుగుతున్నాయని, స్థానికంగా ఉండే సిబ్బంది సమన్వయంతో పనులు పూర్తిచేసేలా సహకరించాలని ఆయన కోరారు.



## రాజ్యాంగ పరిరక్షణ కాంగ్రెస్ ధ్యేయం



**సారంగాపూర్, ఏప్రిల్ 15 (ప్రభాత సమాచారం)**
రాజ్యాంగ పరిరక్షణ కాంగ్రెస్ పార్టీ ధ్యేయం అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొల్లోజి నర్సయ్య అన్నారు. మంగళవారం మండలంలోని నాగపూర్, దుర్గ నగర్, రవీం ద్ర నగర్ బోరింగ్ తండాల్లో మహాత్మా గాంధీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్ర పటాలకు పూలమాలవేసి నివాళులర్పించి కాంగ్రెస్ పార్టీ జెండా ను ఎగురవేసి మాట్లాడారు. కేంద్రం రాజ్యాంగం మార్చే కుట్రలను తిప్పి కొట్టేందుకు దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ జై బాపు, జై భీమ్, జై సంవిదాన్ కార్యక్రమం చేపట్టింది అన్నారు. భారత రాజ్యాంగం యొక్క గొప్పతనాన్ని వివరిస్తూ మహాత్ముల ఆశయల అనుగుణంగా తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలనలో అన్ని వర్గాల ప్రజలుకోసం సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ముత్యం రెడ్డి, నాయకులు లక్ష్మన్, భోజన్న, లక్యానాయక్, రాము, కృష్ణ, చందు, ధన్ సింగ్, రవీందర్, రాజు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల మార్కింగ్ ప్రక్రియ పూర్తి చేయాలి

**నిర్మల్ జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్**



**నిర్మల్, ఏప్రిల్ 15 (ప్రభాత సమాచారం)**
ఇందిరమ్మ ఇండ్ల మార్కింగ్ (ముగ్గు వేసే ప్రక్రియ) ప్రక్రియను త్వరిత గతిన పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇండ్ల మార్కింగ్ ప్రక్రియపై సంబంధిత అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఇప్పటి వరకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు పూర్తి చేసిన మార్కింగ్‌కు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల మార్కింగ్ ప్రక్రియను త్వరిత గతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. హౌసింగ్ శాఖ ఏఈ మంజూరైన ఇందిరమ్మ ఇండ్లకు మార్కింగ్ ప్రక్రియను దగ్గరుండి చేయించాలన్నారు. ఈ సమావేశంలో జెడ్పి సీఈవో గోవింద్, పిడి హౌసింగ్ రాజేశ్వర్, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎంపిడివోలు, తదితరులు పాల్గొన్నారు.



## దళారులను నమ్మి మోసపోవద్దు

**■ జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్**

**బోథ్, ఏప్రిల్ 15 (ప్రభాత సమాచారం)**
మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో జొన్నల కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు జొన్నలను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. అనంతరం మార్క్ ఫెడ్ డీఎం ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ రైతుల తమ పంటను శుభ్రపరచి, ఆరబెట్టుకొని మార్కెట్ యార్డ్ కు తీసుకురావాలని, మద్దతు ధర రూ. 3371 కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కదం ప్రశాంత్, వ్యవసాయ అధికారి రవితేజ, మాజీ జెడ్పీటీసీ సంధ్యారాణి, సీఈఓ గోలి స్వామి, గొర్ల రాజు యాదవ్, పీఏసీఎస్ డైరెక్టర్లు, ఏఎంసీ సిబ్బంది, మండల నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాలపై అవగాహన

**జన్నారం, ఏప్రిల్ 15 (ప్రభాత సమాచారం)**
అగ్ని ప్రమాదాలు జరిగితే సమాచారం ఇవ్వాలని జన్నారం అగ్నిమాపక శాఖ అధికారి శ్రీనివాస్ కోరారు. అగ్ని ప్రమాదాల నివారణ వారోత్సవాల సందర్భంగా జన్నారం బస్టాండ్, మార్కెట్ ఏరియా మార్కెట్ ఏరియాలో, తదితర ప్రాంతాలలో ఉన్న ప్రజలకు వ్యాపారులకు అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు సమాచారం అందిస్తే సకాలంలో వచ్చి మంటలను ఆర్పి వేస్తామని, ప్రజలు సహకరించాలని కోరారు. బస్టాండ్ ఏరియాలో నీటితో విద్యాసాగర్ చేస్తూ మంటలు ఆర్పే పద్ధతులపై ప్రజలకు వివరించారు. అనంతరం బస్టాండ్ తదితర ఏరియాలో వాల్‌పోస్టర్లు అంటించారు. కార్యక్రమంలో అగ్నిమాపక శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



# భూభారతి చట్టం ద్వారా భూసమస్యలకు శాశ్వత పరిష్కారం

**భూ భారతిపై అవగాహన కల్పించాలి**
**17నుంచి 30వరకు షెడ్యూల్ ఖరారు**
**నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**





**నిర్మల్, ఏప్రిల్ 15 (ప్రభాత సమాచారం)**
భూభారతి చట్టంపై ప్రతి అధికారి పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో తెలంగాణ భూభారతి (రికార్డ్ ఆఫ్ రైట్స్ ఇన్ ల్యాండ్) 2025 చట్టంపై రెవెన్యూ అధికారులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భవిష్యత్‌లో భూ సంబంధిత సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూభారతి చట్టం తీసుకొచ్చిందని తెలిపారు. భూభారతి చట్టం ద్వారా ప్రజల భూసమస్యల పరిష్కారం సులభతరం అవుతుందన్నారు. ఈనెల 17 వ తేదీ నుంచి అధికారులంతా గ్రామాల్లో గ్రామ సదస్సులు ఏర్పాటు చేసి గ్రామస్థులకు, రైతులకు భూభారతి చట్టంలో పొందుపరిచిన అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. గ్రామాల్లో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యల వివరాలు సేకరించాలన్నారు. భూ భారతి నూతన చట్టం ప్రకారం మాత్రమే రిజిస్ట్రేషన్లు, మ్యుటేషన్లు, సక్సేషన్లు, సాదాబైనామ చేయాలన్నారు. ఈ చట్టంపై రెవెన్యూ అధికారులు సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలన్నారు. భూ భారతి చట్టాన్ని జిల్లాలోని ఒక మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి ప్రణాళిక సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భూ విషయాలకు సంబంధించి చిన్న చిన్న సవ రణల ప్రక్రియ అత్యంత సులువుగా, వేగంగా పూర్తవు తుందన్నారు. అనంతరం చట్టంలో పొందుపరిచిన అన్ని అంశాలను కూలంకుశంగా సుదీర్ఘంగా అధికారులకు కలెక్టర్ వివరించారు. అవగాహన సదస్సులో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీవోలు రత్నకళ్యాణి, కోమల్ రెడ్డిలు, తహసీల్దార్లు, అధికారులు పాల్గొన్నారు.

# భూ భారతిపై అవగాహన ఉండాలి

## అధికారుల సమీక్షా సమావేశంలో కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే



**ఆసిఫాబాద్, ఏప్రిల్ 15 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి నూతన ఆర్ ఓ ఆర్ చట్టంలోని హక్కులు, భూ సమస్యల పరిష్కారం పై ప్రతి అధికారి పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి, కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు లతో కలిసి భూ భారతి నూతన ఆర్ఓఆర్ చట్టంలోని అంశాలు, హక్కులపై మండలాల తహసిల్దార్లు, నాయబ్ తహసిల్దార్లు, గిర్ధవార్లు, రెవెన్యూ సిబ్బందికి నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్య మంత్రి ఈ నెల 14వ తేదీన భారత రాజ్యాంగ నిర్మాత డా. బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా భూ భారతి కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రారంభించారని తెలిపారు. ప్రభుత్వం తీసుకువచ్చిన భూ భారతి చట్టంలో తీసుకువచ్చిన అంశాలు, హక్కులపై ప్రతి అధికారి ఖచ్చితమైన అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. భూ భారతి చట్టంలో అప్పీల్ చేసుకునే అవకాశం ఉందని, ఏదైనా పట్టా మార్పిడి పై అప్పీల్ చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. ధరణి పోర్టల్‌లో అప్పీల్ చేసుకునే అవకాశం లేదని తెలిపారు. భవిష్యత్‌లో భూ సం బంధిత సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు రాష్ట్ర ప్ర భుత్వం ప్రతిష్టాత్మకంగా భూభారతి చట్టం తీసుకొచ్చిందని తెలిపారు. భూభారతి చట్టం ద్వారా ప్రజల భూసమస్యల పరిష్కారం సులభతరం అవుతుందన్నారు. 17వ తేదీ నుంచి అధికారులంతా గ్రామాల్లో గ్రామ సదస్సులు ఏర్పాటు చేసి గ్రామస్థులకు, రైతులకు భూభారతి చట్టంలో పొందుపరిచిన అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. గ్రామాల్లో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యల వివరాలు సేకరించాలన్నారు. భూ భారతి నూతన చట్టం ప్రకారం మాత్రమే రిజిస్ట్రేషన్లు, మ్యుటేషన్లు, సక్సేషన్లు, సాదాబైనామ చేయాలన్నారు. రాజస్వ మండల అధికారులకు అప్పీల్ చేసుకుని, అధికారి ఇచ్చిన జడ్జిమెంట్ పై కలెక్టర్ కు, సిసిఎల్ఎకు అప్పీల్ చేసుకునే అవకా శం కల్పించడం జరిగిందని తెలిపారు. విరాసత్, కొనుగోలు, గిఫ్ట్ డిడ్, పాలు పంపకం చేసుకునే దానిపై సంబంధీకులకు నోటీసులు జారీ చేసే వీలు ఉందని తెలిపారు. ప్రతి పట్టా మార్పిడికి సర్వేయర్లు మ్యాప్ జత పరచవలసి ఉంటుందని, ఇటువంటి అంశాలపై గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రతి రెవెన్యూ అధికారి చట్టంలోని అంశాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. సర్వే ల్యాండ్ ఎడి సోమేశ్వర్, తహసిల్దారులు, గిర్ధవార్లు, సర్వేయర్లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



### పోలీసుల ఆధ్వర్యంలో
# చలివేంద్రాలు ప్రారంభం

**బెజ్జూర్, ఏప్రిల్ 15 (ప్రభాత సమాచారం)**
మండల కేంద్రంలో మంగళవారం పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా ఎస్సై ప్రవీణ్ కుమార్ చలివేంద్రాన్ని ప్రారంభించారు. మారుమూల గ్రామాల నుండి వివిధ పనుల కోసం మండల కేంద్రానికి వచ్చే ప్రజలకు వేసవి కాలంలో దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు ఎస్సై ప్రవీణ్ తెలిపారు. అదేవిధంగా కాగజ్‌నగర్ పట్టణంలోని షణ్ముఖ ఆసుపత్రి ఆవరణలో కాగజ్నగర్ రూరల్ పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని రూరల్ సీఐ శ్రీనివాస్, ఎస్సై సందీప్ కుమార్ ప్రారంభించారు.




# 21, 22న భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలు

**బెల్లంపల్లి, ఏప్రిల్ 15 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణం గంగారాం విజ్ఞాన్ భవన్ సిపిఐ కార్యాలయంలో భవన నిర్మాణ కార్మిక సంఘం, బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) జిల్లా కార్యదర్శి జాడి పోశం అద్వర్యంలో రాష్ట్ర 4వ మహాసభల వాల్ పోస్టర్స్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ... ఈ నెల తేదీ 21, 22న శంషాబాద్, రంగారెడ్డి జిల్లాలో మహాసభలు జరుగుతాయన్నారు. కార్మికులంతా అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వెంకన్న మాట్లాడుతూ... కార్మికుల సమస్యపై సమస్యల నిర్మూలనపై సూచనలు ఇస్తారని కనుక ప్రతి ఒక్క కార్మికుడు రావాల్సిందిగా కోరారు. జిల్లా ఉపాధ్యక్షులు కొంకుల రాజేష్ మాట్లాడుతూ.. నిర్మాణ రంగంలో భారతదేశ వ్యాప్తంగా 10 కోట్లకు పైగా కార్మికులు పనిచేస్తున్నారన్నారు. ప్రభుత్వాలు మారిన కార్మికుల సమస్యలు అపరి అపరిష్కృతంగానే ఉన్నాయన్నారు. కనుక సంఘటిత ఉద్యమాల ద్వారానే పరిష్కరించుకోవాల్సిన అవసరం ఉందని, నిర్మాణ పనుల నుండి ఒక్క శాతం సిస్సు వసూలు చేసి కార్మిక సంక్షేమానికి ఉపయోగించాలని సెస్సు చట్టం నిర్దేశించబడినదని కానీ కార్మికులకు సరైన లబ్ధి చేకూరడంలో జాప్యం జరుగుతుందని తెలిపారు. ఇలాంటి జాప్యలకు తావివ్వకుండా కార్మికుల సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి ఆడపు రాజమౌళి, మండల కార్యదర్శి బొంతల లక్ష్మీనారాయణ, బికేఎంయు జాతీయ సమితి సభ్యులు అక్క పెల్లి బాపు, పట్టణ కార్యవర్గ సభ్యులు రత్నం రాజం, నాయకులు కూనసాయి, ముస్తఫా, ఆకాష్ పాల్గొన్నారు.



# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేత

**బెల్లంపల్లి, ఏప్రిల్ 15 (ప్రభాత సమాచారం)**
నెన్నల మండలం జోగాపూర్ గ్రామానికి చెందిన బాపూరావుకు మంగళవారం మంజూరైన రూ.60 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మల్లేష్, హరీష్ గౌడ్‌లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదలకు ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ప్రభుత్వానికి ప్రజలు కూడా మద్దతుగా నిలవాలని కోరారు.






# పెండింగ్ వేతనాలు చెల్లించాలి

**ఆసిఫాబాద్, ఏప్రిల్ 15 (ప్రభాత సమాచారం)**
బీసీ హాస్టల్స్ వర్కర్స్ పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని ఐఎఫ్టియు బ్రహ్మానందం డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రేకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బీసీ హాస్టల్స్ లో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికుల 12 నెలల పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రతినెల వేతనాలు చెల్లించకపోవడంతో కార్మికులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల వేతనాలు చెల్లించకపోవడం దారుణమని అన్నారు. వేతనాలు మంజూరు చేయకపోతే నిరవధిక సమ్మెకు దిగుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి, బీసీ హాస్టల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కొమురయ్య, లక్ష్మి, శారద, పోశక్క, పార్వతి పాల్గొన్నారు.

# సెల్ ఫోన్ అప్పగింత



**బెల్లంపల్లి, ఏప్రిల్ 15 (ప్రభాత సమాచారం)**
పట్టణానికి చెందిన లక్ష్మీనారాయణ అనే వ్యక్తికి సెల్ ఫోన్ దొరకడంతో మంగళవారం తాళ్ల గురజాల పోలీస్ స్టేషన్‌లో అప్పగించినట్లు ఎస్సై చుంచు రమేష్ తెలిపారు. బాధితుడు శ్రీకాంత్‌ను పిలిచి రూ లక్ష విలువగల ఫోన్‌ను అప్పగించినట్లు తెలిపారు. నిజాయితీగా తనకు దొరికిన ఫోన్‌ను పోలీస్ స్టేషన్‌లో అప్పగించిన లక్ష్మీనారాయణ అభినందింనట్లు ఎస్సై రమేష్ తెలిపారు.

# ఉరివేసుకొని యువకుని ఆత్మహత్య

**బెల్లంపల్లి, ఏప్రిల్ 15 (ప్రభాత సమాచారం)**
నెన్నెల మండలంలోని జెండా వెంకటాపూర్ గ్రామానికి చెందిన అనిల్ కుమార్ (24) అనే యువకుడు దూలానికి చీరతో ఉరి వేసుకుని మంగళవారం ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై ప్రసాద్ తెలిపారు. అనారోగ్య సమస్యల వల్లే తాను ఆత్మహత్య చేసుకుంటున్నట్లు సూసైడ్ లెటర్ లభించినట్లు ఎస్సై ప్రసాద్ తెలిపారు. మృతుని తండ్రి చెలిమటికారి సత్తయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై ప్రసాద్ తెలిపారు.

# పెండింగ్ వేతనాలు చెల్లించాలి

## సిఐటియు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్

**మంచిర్యాల, ఏప్రిల్ 15 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో ఏజెన్సీల ద్వారా విధులు నిర్వహిస్తున్న వారి పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం కలెక్టరేట్ లో వినతి పత్రం అందజేసిన అనంతరం ఆయన మాట్లాడారు. జిల్లాలోని అనంత సొల్యూషన్, విద్యాంజలి 2.0 ద్వారా గిరిజన ఆశ్రమ పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్ల లో ఆఫీస్ సబార్డినేటర్, వాచ్మెన్, అటెండర్, స్వీపర్, ఇంగ్లీష్ టీచర్, కంప్యూటర్ ఆపరేటర్, యోగ తదితర పనులకు సుమారు 40 నుంచి 50 మంది ఈ సంస్థల్లో విధులు నిర్వహిస్తున్నారు. గత ఏడాది ఆగస్టు, సెప్టెంబర్ నెలల నుంచి రిక్రూట్ చేసుకున్న సదరు ఏజెన్సీలు రిక్రూట్ కు ముందు సంస్థ కోఆర్డినేటర్లు ప్రతి నెల రూ. 15 వేల వేతనం, పిఎఫ్, ఈఎస్ఐ చెల్లిస్తామని చెప్పారు కానీ నేటికీ 8, 9 నెలల గడిచిన సదరు అనంత సొల్యూషన్, విద్యాంజలి 2.0 సంబంధించిన జిల్లా కోఆర్డినేటర్లు వేతనాలు చెల్లించడం లేదన్నారు. వేతనాలు అడిగితే రేపు మాపు అంటూ కాలయాపన చేస్తున్నారని, నెలల తరబడి వేతనాలు రాకపోవడంతో కుటుంబ పోషణకు, రోజువారి ఖర్చులకు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని అనంత సొల్యూషన్, విద్యాంజలి 2.0 సంబందించిన జిల్లా కోఆర్డినేటర్లకు రావలసిన వేతనాలు ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ ఆశ్రమ పాఠశాల, హాస్టల్ అనంత సొల్యూషన్ విద్యాంజలి 2.0 ఉద్యోగులు స్వాతి, సాయిరాణి, సువర్ణ, శ్యామల, కమల, రాజేశ్వరి, కల్పన, రజిత, ప్రశాంతి, దివ్యశ్రీ, శుభ, స్వరూప, వెంకటమ్మ, మమత, నరేష్, శ్రీనివాస్, నగేష్ తదితరులు ఉన్నారు.



# 20న దేశవ్యాప్త సమ్మె జయప్రదం చేయాలి



**ఆసిఫాబాద్, ఏప్రిల్ 15 (ప్రభాత సమాచారం)** కేంద్ర ప్రభుత్వం అవలం బిస్తున్న కార్మిక కర్షక వ్యతిరేక విధానాలకు నిరసనగా చేపట్టే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎస్‌టియు భవనంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు దివాకర్ అధ్యక్షతన జిల్లా కార్మిక సంఘాల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐపియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఉపేందర్, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షుడు అల్లూరి లోకేష్, టియుసిఐ జిల్లా కార్యదర్శి తిరుపతి మాట్లాడుతూ లేబర్ కోడ్స్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 20 న చేపడుతున్న దేశవ్యాప్త సమ్మెలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.కార్మికులు ఎన్నో పోరాటాలు త్యాగాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను యధావిధిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.నరేంద్ర మోడీ కార్పొరేట్ల మెప్పు కోసం కార్మిక చట్టాలను కుదించారని ఆరోపించారు.రైతు వ్యతిరేక నల్ల చట్టాలను రద్దుచేసి రైతులకు న్యాయం చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక కర్షక వ్యతిరేక విధానాలను మానుకోవాలని లేనిపక్షంలో దేశవ్యాప్తంగా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.ఈ సమావేశంలో ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షుడు పిడుగు శంకర్, ఆర్టీసీ రిటైర్డ్ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు మల్లేశం, నాయకులు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్త చట్టాలపై అవగాహన




**కాగజ్‌నగర్, ఏప్రిల్ 15 (ప్రభాత సమాచారం)** జిల్లా శ్రీనివాస్ ఆదేశాల మేరకు డీఎస్పీ ప్రభాకర్ రావు పర్యవేక్షణలో నవేగాం బస్తీలో షీటీమ్ ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ టీం ఇంచార్జ్ ఎఎస్ఐ సునీత మాట్లాడుతూ మహిళలపై హింస, ఈవ్టీజింగ్, సైబర్ క్రైమ్‌లకు ఎవరైనా గురి అయినట్లయితే వెంటనే షీటీంను సంప్రదించాలని సూచించారు మహిళలకు రక్షణ కల్పించడం కోసమే షీ టీం,పని చేస్తున్నాయని, ఏదైనా అత్యవసర సమయంలో డయల్ 100కు కాల్ చేయాలన్నారు. కార్యక్రమంలో పుష్ప, రమదేవి, సునీత పాల్గొన్నారు.

## వివిధ కేసుల్లో 9 మంది బైండోవర్



**బెల్లంపల్లి, ఏప్రిల్ 15 (ప్రభాత సమాచారం)** నెన్నెల మండల కేంద్రంలో వివిధ కేసుల్లో పట్టుబడ్డ తొమ్మిది మందిని మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో బైండోవర్ చేసినట్లు ఎస్సై ప్రసాద్ తెలిపారు. పేకాట, గంజాయి కేసుల్లో వీరు నిందితులని చెప్పారు. పేకాడిన, గంజాయి సేవిస్తూ పట్టుబడ్డ వారిపై చర్యలు తీసుకుంటామని ఎస్సై ప్రసాద్ హెచ్చరించారు.

## శ్రీ కృష్ణవేణిలో ఘనంగా గ్రాడ్యుయేషన్స్ ఉత్సవాలు




**మంచిర్యాల, ఏప్రిల్ 15 (ప్రభాత సమాచారం)** నస్పూర్‌లోని శ్రీ కృష్ణవేణి హై స్కూల్‌లో మంగళవారం గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ దేవన్న మాట్లాడుతూ.. విద్యార్థులకు చిన్నతనం నుంచే విద్యతో పాటు ఇతర రంగాలపై దృష్టి సారించేలా ప్రోత్సహిస్తూ, వారి మెదడుకు పదును పెట్టే చెకుముకి టాలెంట్ టెస్ట్ లాంటి పోటీలు సైతం నిర్వహిస్తున్నామని స్పష్టం చేశారు. సమ్మర్ హాలిడేస్ లలో పిల్లలను ఒక కంట కనిపెడుతూ ఉండాలని సూచించారు. ఎండ తీవ్రత అధికంగా ఉండడం వల్ల పిల్లలు ఎండకు బయటికి వెళితే ఎండ దెబ్బ తాకి అనారోగ్యాల బారిన పడతారని, విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## క్రీడా స్ఫూర్తి చాటాలి

**సిరికొండ, ఏప్రిల్ 15 (ప్రభాత సమాచారం)** క్రీడల్లో గెలుపు, ఓటములు సహజమని, క్రీడా స్ఫూర్తిని చాటాలని ఆలయ పీఠాధిపతి కినక శంభు స్వామి మహరాజ్ అన్నారు. మంగళ వారం సిరికొండ మండలం వాయిపేట్ గ్రామంలోని జై మహంకాళి దేవస్థానంలో గత రెండు రోజుల నుంచి నిర్వహించిన వాలీబాల్, కబడ్డీ పోటీలు మంగళవారం ముగింపు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శంభుస్వామి మహరాజ్ విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు.

## వెడ్మఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం




**ఉట్నూర్, ఏప్రిల్ 15 (ప్రభాత సమాచారం)** వెడ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాత ఉట్నూర్‌లోని ప్రధాన కార్యాలయం ఎదుట చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఎండ తీవ్రత ఎక్కువ ఉండడంతో బాటసారులు తాగు నీటికి ఇబ్బంది పడకుండా చల్లని నీటి సదుపాయాన్ని కల్పించారు. ఎండల నుంచి ఉపశమనం పొందడానికి చలివేంద్రాలు ఎంతో ఉపయోగపడుతున్నాయి. ఆరోగ్యానికి ఉపయోగపడేలా మట్టి కుండల్లో నీరు సహాయపడుతున్నాయి. దీంతో పాటు చల్లటి నీటి వలన శరీరంలోని ఉష్ణోగ్రతను సమతాస్థితిలో ఉండేలా, వడ దెబ్బ నుంచి రక్షణ పొందేలా ఉపయోగపడుతున్నాయి.

## రాజ్యాంగ పీఠికపై ప్రతిజ్ఞ

**బెల్లంపల్లి, ఏప్రిల్ 15 (ప్రభాత సమాచారం)** డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు అప్రతిహతంగా కొనసాగుతున్నాయి. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 10 రోజుల జయంతి వేడుకలు జరుగుతున్నాయి. అందులో భాగంగా బుధవారం బీజేపీ పట్టణ అధ్యక్షురాలు దార కళ్యాణి ఆధ్వర్యంలో బెల్లంపల్లి పట్టణం బజార్ ఏరియా జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ పీఠికను మాజీ ఎమ్మెల్యే అమురాజుల శ్రీదేవి ఉపాధ్యాయులు, విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు కోడి రమేష్, ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి కోడి సురేష్, నాయకులు జీదుల రాములు, అనపర్తి సదానందం, గీస రాములు నాయకులు కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.




## 21న కౌలుకు ఆలయ భూముల వేలం



**ఆసిఫాబాద్, ఏప్రిల్ 15 (ప్రభాత సమాచారం)** జిల్లా కేంద్రంలోని బ్రాహ్మణవాడ శ్రీ కేశవనాథస్వామి ఆలయానికి చెంది న భూములను ఒక సంవత్సర కాలం (01 31 వరకు సాగు చేసుకొనేందుకు ఈనెల 21న ఆలయం ఆవరణలో కౌలుకు బహిరంగ వేలం పాటను నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వాహక అధికారి వేణుగోపాల్ గుప్తా మం గళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వేలం పాటలో మొత్తం 89ఎకరాల 33 గంటల వ్యవసాయ భూమిని వేలం వేయనున్నట్లు పేర్కొన్నారు. బహిరంగ వేలం పాటలో పాల్గొనే రైతులు వారి ఆధార్ కార్డు, బ్యాంకు పాస్‌బుక్ జిరాక్స్‌తో పాటు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో ఇవ్వాలని, ధరావత్తు సొమ్ము రూ. 50వేల నగదును వేలం పాటకు ముందుగానే చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. వేలం పాట ముగిసిన వెంటనే మొత్తం సొమ్మును దేవాలయానికి చెల్లించి రశీదు పొందాలని తెలిపారు. రూ.100 నాన్ జుడీషియల్ స్టాంపు పేపర్‌పై వేలం పాట షరతులకు లోబడి అగ్రిమెంట్ చేసుకోవాలని తెలిపారు. వేలం పాట సమయంలో చదివి వినిపిస్తారని, వివరాలకు 9618307 962, 9908 867600, 9885489088 నంబర్లను సంప్రదించాలన్నారు.

## ఫిర్యాదుదారులతో స్నేహభావంతో మెలగాలి

**మంచిర్యాల, ఏప్రిల్ 15 (ప్రభాత సమాచారం)** సమస్యలపై ఫిర్యాదు చేయడానికి వచ్చిన వారితో మర్యాదగా మాట్లాడి వారి సమస్య పరిష్కారానికి తగు సూచనలు, చర్యలు తీసుకోవాలని మంచిర్యాల డీసీపీ భాస్కర్ పేర్కొన్నారు. మంగళవారం జైపూర్ పోలీస్ స్టేషన్‌ను మంచిర్యాల ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్‌లో ఉన్న పెండింగ్ కేసులను పరిశీలించి త్వరిత గతిన పరిష్కరించాలని ఆదేశించారు. విధుల్లో అప్రమత్తంగా ఉంటూ శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలన్నారు. అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.




## తాగు నీటి సమస్యలను పరిష్కరించండి

### ఐటీడీఏ పీవో ఆదివాసీల వినతి



**ఉట్నూర్, ఏప్రిల్ 15 (ప్రభాత సమాచారం)** ఎండా కాలంలో జిల్లాలోని ఏజెన్సీ గ్రామాల్లో తాగు నీటి సమస్య ఆదివాసీలను తీవ్రంగా పీడిస్తుందని ఆదివాసీలు వాపోయారు. గాదిగూడ, ఇంద్రవెల్లి మండలాల్లోని బొజ్జుగూడ, మోకాశి గూడ, పర్సవాడ (బి), మామిడి గూడ (బి) గ్రామాల్లో త్రాగు నీటి సమస్య పరిష్కరించాలని మంగళవారం ఐటీడీఏ పీవో కుష్బూ గుప్తాను తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం సభ్యులు కలిసి విన్నవించారు. భూగర్భ జలాలు ఎండిపోయి చేతి పంపులలో నీరు రాకపోవడంతో తాత్కాలికంగా ఇతరుల వ్యవసాయ బోర్ల నుండి నీరు తెచ్చుకుంటున్నామని వాపోయారు. ఆయా గ్రామాల్లో భూగర్భ జలా లపై సర్వే చేయించి నీటి సౌకర్యం కల్పించడానికి బోర్లు మంజూరు చేయాలని కోరారు. తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం కార్యక్రమంలో సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోట్నక్ సక్కు, గ్రామస్తులు పంద్ర నగేష్, లచ్చు, కోట్నక్ లింగు, కుమ్ర విలాస్ తదితరులు ఉన్నారు.



# నేడు ఒడిశాలో సింగరేణి నైనీ బొగ్గు బ్లాక్ ప్రారంభం



## మరో విప్లవాత్మక మార్పులకు సింగరేణి శ్రీకారం

- 13 దశాబ్దాల చరిత్రలో తొలిసారిగా ఇతర రాష్ట్రంలోకి సింగరేణి
- గనిని లాంఛనంగా ప్రారంభించనున్న తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క
- గనుల తవ్వకానికి సహకరిస్తాం
- ఒడిశా సీఎం మోహన్ చరణ్ మాంజీ
- ఏడాదికి కోటి టన్నుల బొగ్గు ఉత్పత్తి సామర్థ్యం గల అతి పెద్ద గని!
- ఏటా 10 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తికి అవకాశం
- గని జీవితకాలం 38 ఏళ్ళు
- సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ నాయక్ వెల్లడి

ప్రభాత సమాచారం, తెలంగాణ ప్రత్యేక ప్రతినిధి





సింగరేణి సంస్థ తన 13 దశాబ్దాల చరిత్ర లో తొలిసారిగా ఇతర రాష్ట్రంలో బొగ్గు తవ్వకాన్ని ప్రారంభించనుంది. ఒడిశా రాష్ట్రంలోని అంగూల్ జిల్లాలో సింగరేణి సంస్థకు కేటాయించిన నైనీ బొగ్గు బ్లాక్‌ను నేడు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు వర్చువల్ గా ప్రారంభించనున్నట్లు సింగరేణి సీఎండీ ఎన్. బలరామ్ తెలిపారు. ఇప్పటి వరకు తెలంగాణ రాష్ట్రం వరకే పరిమితమై బొగ్గు గనులు నిర్వహిస్తున్న సింగరేణి ఇప్పుడు నైనీ బొగ్గు బ్లాక్ ద్వారా ఇతర రాష్ట్రాల్లోకి అడుగు పెట్టడాన్ని ఒక చరిత్రాత్మక ఘట్టంగా పేర్కొన్నారు.

**తొమ్మిదేళ్ల సుదీర్ఘ నిరీక్షణ...**

2016 మే నెలలో ఈ గనిని కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ వారు సింగరేణికి కేటాయించినప్పటికీ, అన్ని రకాల అనుమతులు సాధించి, గనిలో తవ్వకం ప్రారంభించడానికి తొమ్మిదేళ్ళ సుదీర్ఘ కాలం నిరీక్షించాల్సి వచ్చింది. చివరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు ప్రత్యేక చొరవ చూపుతూ అప్పటి కేంద్ర బొగ్గు శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషిని, ప్రస్తుత బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డిని క లిసి విజ్ఞప్తులు చేశారు. అలాగే ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఒడిశా రాష్ట్రంలో ప్రత్యేకంగా పర్యటించి ఒడిశా రాష్ట్ర ముఖ్యమంత్రితోనూ, సంబంధిత అధికారులతోనూ సంప్రదింపులు జరిపి గని ప్రారంభానికి మార్గం సుగమం చేశారు. దీంతో చివరికి సింగరేణీయుల చిరకాల స్వప్నం సాకారమైంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ వల్ల సింగరేణికి బొగ్గు బ్లాక్ లభించింది. తద్వారా వార్షిక అధికోత్పత్తి సాధనకు మార్గం సుగమమైఆర్థిక పటిష్టతకు దోహదపడనుంది.

**నైనీ బొగ్గు బ్లాక్ విశేషాలు...**

ఈ గనిలో 340.78 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు తవ్వితీయటానికి అవకాశం ఉంది. ఈ గనిలో ఉత్పత్తి పూర్తిస్థాయికి చేరుకుంటే ఏడాదికి 10 మిలియన్ టన్నులు అనగా కోటి టన్నుల బొగ్గు ఉత్పత్తి అవుతుంది. సింగరేణిలో ప్రస్తుతం ఉన్న 17 ఓపెన్ కాస్ట్ గనుల కన్నా ఇదే అతి పెద్ద గని కానున్నది. ఏడాదికి కోటి టన్నుల చొప్పున 38 సంవత్సరాల పాటు ఈ గని నుండి బొగ్గు తవ్వి తీయనున్నారు. తెలంగాణలో ప్రస్తుతం గల సింగరేణి ఓపెన్ కాస్ట్ గనుల్లో ఒక టన్ను బొగ్గు తవ్వి తీయడానికి సగటున 12 టన్నుల ఓవర్ బర్డెన్ (పై మన్ను) తొలగిస్తుండగా ఈ గనిలో మాత్రం ఒక టన్ను బొగ్గుకు కేవలం రెండున్నర క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తీస్తే సరిపోతుంది. కనుక ఈ గని సింగరేణికి లాభదాయకమైనదే అని భావిస్తున్నారు. ఈ గనిలో మేలైన జీ - 10 రకం నాణ్యమైన బొగ్గు లభిస్తోంది. ఈ గనిలో, ఓవర్ బర్డెన్ తొలగించడానికి, బొగ్గు తవ్వకానికి, బొగ్గు రవాణాకు సంబంధించి ఇప్పటికే కాంట్రాక్టలను అప్పగించారు. ఇక్కడ ఉత్పత్తి చేసే బొగ్గును ప్రస్తుతం రోడ్డు మార్గం ద్వారా సమీపంలోని జరపడ రైల్వేసైడింగ్‌కు రవాణా చేసి, అక్కడి నుండి వినియోగదారులకు సరఫరా చేయనున్నారు. అయితే ఈ ప్రాంతంలోగల ఇతర బొగ్గు కంపెనీలతో కలిసి ఒక ప్రత్యేక 60 కిలోమీటర్ల రైలు మార్గాన్ని నిర్మించడం కోసం కూడా ప్రయత్నాలు ప్రారంభించారు. మరో మూడేళ్లలో ఇది కార్యరూపం దాల్చే అవకాశం ఉంది. నైనీ బొగ్గు బ్లాకు కోసం మొత్తం 2255 ఎకరాల భూమి సేకరించారు. దీనిలో 1935 ఎకరాల అటవీ భూమి, 320 ఎకరాల ప్రభుత్వ, ప్రైవేట్ భూమి ఉంది.






## భక్తుల సౌకర్యం కోసమే బోర్‌వెల్ ఏర్పాటు

**ఆసిఫాబాద్, ఏప్రిల్ 15 (ప్రభాత సమాచారం)**

ఆసిఫాబాద్ మండలం రాజుర గ్రామంలోని పోచమ్మ ఆలయం వద్ద భక్తుల సౌకర్యార్థం ఇటీవల ఏర్పాటు చేసిన నూతన బోరింగ్‌ను మాజీ జడ్పీటిసి అరిగెల నాగేశ్వరరావు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భక్తుల సౌకర్యార్థం బోరు వేయించడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో గ్రామంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామన్నారు. అనంతరం గ్రామస్థులు అరిగెలను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకుడు ప్రసాద్ గౌడ్, సీనియర్ న్యాయవాది దీపక్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామపంచాయతీ తనిఖీ చేసిన డీఎల్పీవో



**నర్సాపూర్(జి),ఏప్రిల్15(ప్రభాత సమాచారం)**

నర్సాపూర్ (జి) మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో డీఎల్పీవో అజిజ్ ఖాన్ సోమవారం రికార్డులను తనిఖీ చేశారు. గ్రామ పంచాయతీకి సంబంధించిన ఇంటి పన్నులకు సంబంధించిన రికార్డులను ఆయన తనిఖీ చేశారు. పంచాయతీకి సంబంధించిన రికార్డులను ఎప్పటికప్పుడు నమోదు చేసుకోవాలని కార్యదర్శి కైలాస రాథోడ్ కి తెలియజేశారు. పంచాయతీ పరిసరాల పరిశుభ్రతతో పాటు, కులాయి, ఇంటి పన్నులను వసూలు చేసుకోవాలన్నారు.

## పోస్టర్ల ఆవిష్కరణ

**కాగజ్‌నగర్, ఏప్రిల్ 15 (ప్రభాత సమాచారం)**

బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవాన్ని పురస్కరించుకుని 'ఛలో వరంగల్' కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ను దా హేగాం మండల కేంద్రంలో బీఆర్ఎస్ నేతలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని మండల వీఆర్ఎస్ అధ్య క్షులు షేక్ షాకీర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల బీఆర్ఎస్ కన్వీనర్ ఎల్కరి ప్రశాంత్, మహిళా అధ్యక్షురాలు నాస్పూరి లక్ష్మీ, మా జీ జడ్పీటీసీ బాలు, మొట్లగూడ మాజీ సర్పంచ్ ఎం.వి. జయ్ కుమార్, యువజన విభాగ కన్వీనర్ శ్రీకాంత్, సెక్రటరీ ఉదయ్, బబ్లూ భాయ్, వైస్ ప్రెసిడెంట్ సందీప్, ట్రెజరర్ సంపత్, నాయకులు అంజన్న, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# బాలికల ఆరోగ్య సంరక్షణపై ప్రత్యేక దృష్టి

**విద్యార్థినులు స్వీయ పరిశుభ్రతపై అవగాహన కలిగి ఉండాలి**
**ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా**
**పింకిష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాలికలకు సానిటరీ పాడ్స్ పంపిణీ**

**ఆదిలాబాద్, ఏప్రిల్ 15 (ప్రభాత సమాచారం)**
కౌమార దశలో బాలికలకు మొదలయ్యే ఋతుచక్రంను దృష్టిలో ఉంచుకొని వారికి స్వీయ పరిశుభ్ర తపై అవగాహన ఉంటేనే ఆరోగ్యంగా ఉంటారని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజార్షి షా అన్నారు. బాలికలకు కౌమార దశలో ప్రారంబ మయ్యే ప్రతిచక్రం నేపథ్యంలో మంగళవారం స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో వారికి శానిటరీ ప్యాడ్స్ అందజేశారు. ఇందుకు పింకీషి ఫౌండేషన్ వారు 33 ఉన్నత పాఠశా లలో,ఏడు కళాశాలలో చదువుతున్న విద్యార్థినులకు రెండు నెలలకు సరిపడా ఒక్కొక్కరికి రెండు ప్యాకెట్ల చొప్పున సానిటరీ పాడ్స్ ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమం 3 సంవత్సరాల పాటు కొనసాగిస్తామని పౌండేషన్ అధినేత అనిల్ గుప్తా తెలిపారు. తదనంతరం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన సమావేశంలో సంబం ధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కళాశాలల ప్రిన్సిపాల్లను, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్లను, ఆశా వర్కర్లను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడారు. పాఠశాలలలో చదువుతున్న విద్యార్థులకే కాకుండా సమాజంలో ఉన్న ప్రతి మహిళకు నారీ సమ్మాన్ పేరిట ఈ కార్యక్రమం కొనసాగుతుందని, ఈ వేసవిలో ఋతుచక్రంపై అవగాహన కల్పించి, వారిలో కలిగే అపోహలను నిర్మూలన చేయడం జరుగుతుందని అన్నారు. వేసవి తదనంతరం ఈ అవగాహన పాఠశాలలలో పిల్లలకు పింకిషి ఫౌండేషన్ ద్వారా ఇవ్వడం జరుగుతుందని ఫౌండేషన్ సెక్రటరీ శాలిని గుప్తా తెలిపారు. ఈ కార్యక్రమం ముగిసే వరకు జిల్లాలోని విద్యార్థినులకు, మహిళలకు ఈ రుతుచక్రం పై అవగాహన కలిగి అపోహలు తొలగి, తమత మ గౌరవాన్ని పెంచుకొని స్వీయ పరిశుభ్రతతో భవిష్యత్తులో ఎటువంటి అనారోగ్యం రాకుండా తమను తాము కాపాడు కుంటారని, అందుకు తమ సంస్థ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.

కార్యక్రమానికి జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికా రి గణేష్ జాదవ్, జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి నరేందర్ రాథోడ్, జిల్లా మహిళా శిశు సంక్షేమాధికారిణి మిల్కా, డిప్యూటీ వైద్య ఆరోగ్య శాఖ అధికారిని సాధన, డాక్టర్ శ్రీధర్, నీతి ఆయోగ్ రాహుల్ రాథోడ్, విద్యా శాఖ సెక్టోరల్ అధికారులు నారాయణ, శ్రీకాంత్, ఉదయ్ శ్రీ సుజాత్ ఖాన్ పాల్గొన్నారు.



### అంగన్‌వాడ్వీ కేంద్రాల్లో పిల్లలలకు
## పౌష్టికాహారం అందించాలి

**లక్షెట్టిపేట, ఏప్రిల్ 15 (ప్రభాత సమాచారం)**
చిన్నపిల్లలకు పౌష్ఠికాహారం అందించాలని ఐసిడిఎస్ సిడిపిఓ రేష్మ అన్నారు. మంగళవారం మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో అంగన్వాడీ సెంటర్‌లో ఏర్పాటు చేసిన చిన్న పిల్లల పోషకాహార అవగాహన కార్యక్రమంలో చంటి పిల్లల తల్లులకు, పిల్లలకు ఎలాంటి ఆహారం అందించాలో వివరించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సిడిపీఓ రేష్మ మాట్లాడుతూ.. పోషన్ పక్షం 2025 పోషణ్ అభియాన్ లో భాగంగా ఏర్పాటు చేసినట్లు ఆమె వివరించారు. అతి తీవ్ర పోషకాహార లోపం ఉన్న పిల్లలను వెంటనే గుర్తించి పునరావాశ కేంద్రానికి తరలించనున్నట్లు ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ మమత, పంచాయతీ సెక్రెటరీ సునీత, అంగన్వాడీ టీచర్లు ప్రేమలత, అలివేణి, చంటి పిల్లల తల్లులు, గ్రామ మహిళలు, పాల్గొన్నారు.

## 17న వాహనాల వేలం

**కాగజ్‌నగర్, ఏప్రిల్ 15 (ప్రభాత సమాచారం)**
కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో అక్రమ రవాణాలో పట్టుబడిన వాహనాలపై ఈ నెల 17న వేలంపాట నిర్వహిస్తున్నట్టు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ వి.రవి తెలిపారు.

## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**చెన్నూర్, ఏప్రిల్ 15 (ప్రభాత సమాచారం)**
చెన్నూరు మండలంలోని ముత్తరావుపల్లి, ఎర్రగుంటపల్లి గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ వివేక్ వెంకటస్వామి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతులు ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలని కోరారు. దళారులకు తక్కువ ధరకు అమ్మి మోసపోవద్దని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించాలన్నారు. ఎమ్మెల్యే వెంట మాజీ జిల్లా పరి షత్ వైస్ చైర్మన్ మూల రాజిరెడ్డి, అయిత హిమవంత్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



### సమయపాలన పాటించని
## సిబ్బందిపై చర్యలేవీ?



**కెరమెరి, ఏప్రిల్ 15 (ప్రభాత సమాచారం)**
ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సమయపాలన పాటించకుండా నిర్లక్ష్యం వహిస్తున్న వైద్యులు, సిబ్బందిపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని మానవ హక్కు ల కమిటీ ఆధ్వర్యంలో జిల్లా వైద్యాధికారి సీతారాంకు మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ జిల్లా చైర్మన్ రాథోడ్ రమేష్ మాట్లాడుతూ ఆదివారం 'కెరమెరి ప్రాథమిక ఆసుపత్రి కీ తలు పులు వేసి వెళ్లిన వైద్య సిబ్బందిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లావ్యాప్తంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో డాక్టర్లు,సిబ్బంది సమయపాలన పాటించడం లేదని ఆరోపించారు. ఇంతే కాకుండా రోగుల పట్ల వైద్య సిబ్బంది ,వైద్యు లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైస్ చైర్మన్ మోహన్, జాయింట్ సెక్రెటరీ భానుచందర్, సోషల్ మీడియా కన్వీనర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## నష్ట పరిహారం చెక్కు అందజేత

**జన్నారం, ఏప్రిల్ 15 (ప్రభాత సమాచారం)**
జన్నారం మండలంలోని మురిమడుగు గ్రామానికి చెందిన దానవేణి రాజంకు ప్రభుత్వం ద్వారా వచ్చిన రూ.65 వేల చెక్కును మంగళవారం ఇందన్ పల్లి ఎఫ్ఆర్ఓ కారం శ్రీనివాస్ ఆ రైతుకు అందించారు. ఈ సందర్భంగా ఎఫ్ఆర్ఓ శ్రీనివాస్ మాట్లాడుతూ.. గత సంవత్సరం రాజంకు చెందిన 11 గొర్రెలపై తోడేలు దాడి చేసి చంపడంతో, ఆ రైతుకు నష్టపరిహారంగా రూ.65 వేల చెక్కును అందించామన్నారు. ఈ కార్యక్రమంలో అటవీ అధికారులు గ్రామస్తులు ఉన్నారు.

### బతుకు దెరువుకు వచ్చి
## అనంత లోకానికి..

**దిలావర్‌పూర్, ఏప్రిల్ 15 (ప్రభాత సమాచారం)**
దిలావర్పూర్ మండలం సిర్గాపూర్ గ్రామ సమీపంలో సాయంత్రం ద్విచక్ర వాహనాన్ని గుర్తు తెలియని వాహనం ఢీకొని ఒకరు మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. దిలావర్పూర్ ఎస్సై సందీప్ తెలిపిన వివరాల ప్రకారం దిద్దొలి రాజు (45) గ్రామం దాపద్రి, హిమాయత్‌నగర్ మహారాష్ట్రకు చెందిన రాజు మహారాష్ట్ర నుంచి వచ్చి ఇక్కడ గృహ నిర్మాణ విధులు నిర్వహిస్తున్నారు. నిర్మల్ నుండి భైంసా వైపు వెళ్తున్న ద్విచక్ర వాహనాన్ని ఎదురుగా వస్తున్న గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో రాజు అక్కడికక్కడే మృతి చెందాడు. ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామన్నారు.



## వారం రోజుల్లో పనులు ప్రారంభించాలి

**- తాగునీటి సమస్య లేకుండా చూడాలి**
**- అధికారులతో ఎమ్మెల్యే మరావు పటేల్ సమీక్ష**

**ముథోల్, ఏప్రిల్ 15 (ప్రభాత సమాచారం)**
వేసవికాలం దృష్ట్యా గ్రామాల్లో తాగునీటికి ఇక్కడ ఇబ్బందులు రావద్దని, ఈ విషయంలో అధికారులు సీరియస్ గా దృష్టి సారించి ప్రజలకు నీటిని అందించాల్సిన బాధ్యత ఉందని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. మంగళవారం ముథోల్ నియోజకవర్గం కేంద్రం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మిషన్ భగీరథ, ఆర్థ బ్ల్యూఎస్, రెవిన్యూ, పంచాయతీ రాజ్, ఉపాధి హామీ జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులతో సమీక్ష సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లోకి వెళితే ఎక్కడైనా తాగునీటి సమస్య గురించి ప్రజలు ఎక్కువగా చెబుతున్నారన్నారు. రోజుల తరబడి సమస్యలు పరిష్కరించకపోతే ప్రజలు ఇబ్బందులు పడుతు మాట్లాడుతున్న ఎమ్మెల్యే పవార్ రామారావు న్నారన్నారు. నియోజకవర్గంలో చేపట్టిన మిషన్ భగీరథ పనులు అస్తవ్యస్తంగా ఉన్నాయని వీటివల్ల



ప్రజానీకానికి సమస్య ఉత్పన్నమవుతుందన్నారు. అవసరమైతే ట్యాంకర్ల ద్వారా నీటిని అందించాలని లేనిపక్షంలో బోరు బావులు వేసి తాగునీటినిచ్చే ఏర్పాట్లు చేయాలన్నారు.

# సమ్మర్ స్పెషల్ చలువ పానీయాలు



వేసవి ఎండల్లో దాహానికి అందరూ మార్కెట్లో దొరికే పానీయాలను వాడతారు. కానీ పూర్వకాలం పెద్దవారు దాహానికి బార్లీ, సబ్జా, సగ్గుబియ్యం, దబ్బ ఆకులు, నిమ్మ ఆకులతో.. కుండల్లో వేసవి పానీయాలను తయారుచేసేవారు. మజ్జిగలో పంచదార వేసి స్వీట్ లస్సీ, నిమ్మకాయ లస్సీల్లా రకరకాల లస్సీలను తయారుచేసి పిల్లలకు తాగించేవారు. అలాగే పండ్లముక్కల్లో మీగడ పెరుగు వేసి పిల్లలు, పెద్దలు తినేవారు. ఇలా తినడం వల్ల శరీరంలోని వేడి తగ్గిపోయేది. దాహం కూడా ఎక్కువగా వేసేది కాదు. వడదెబ్బ తగలకుండా ఉండేది. మరి అలాంటి సంప్రదాయ పానీయాలను మనమూ చూసేద్దామా..

## బార్లీ మజ్జిగ



### కావలసిన పదార్థాలు

బార్లీ గింజలు: కప్పు
పంచదార: ఐదు చెంచాలు
నిమ్మరసం: నాలుగు చెంచాలు
ఉప్పు: చిటికెడు
మజ్జిగ: అర లీటరు
పచ్చికొబ్బరి కోరు: రెండు చెంచాలు

### తయారుచేయు విధానం

బార్లీ గింజలను కడిగి ఒక చెంబు నీటిలో నానబెట్టాలి. ఇవి నానిన తరువాత వీటిని బాగా ఉడికించాలి. తరువాత ఈ నీటిని వడగట్టి చల్లార్చాలి. చల్లారిన బార్లీ నీటికి మజ్జిగ, ఉప్పు, పంచదార, కొబ్బరి కోరు అన్నీ చేర్చి ఫ్రిజ్‌లో పెట్టాలి. ఎండవేళ ఈ నీటిని తాగాలి. తాగేముందు ఇందులో నిమ్మరసం కలుపుకుని చల్లచల్లగా సర్వ్ చేస్తే శరీరాన్ని నిర్జలీకరణం కాకుండా కాపాడవచ్చు.

## సుగంధ లస్సీ



### కావలసిన పదార్థాలు

సుగంధపొడి: ఐదు చెంచాలు
పెరుగు: ఐదు కప్పులు
పంచదార: అరకప్పు
ఉప్పు: ఒక చెంచా
నిమ్మరసం: రెండు చెంచాలు
పచ్చికొబ్బరి కోరు: ఒక చెంచా
ఐస్ ముక్కలు: తగినన్ని
కరివేపాకు: ఒక రెబ్బ

### తయారుచేసే విధానం

ముందుగా పెరుగును బాగా గిలక్కొట్టుకోవాలి. తరువాత ఇందులో సుగంధపొడి, పంచదార వేసి బాగా గిలక్కొట్టుకోవాలి. లేదా మిక్సీలో వేసినా బాగుంటుంది. తరువాత దీనిలో కరివేపాకు, పచ్చికొబ్బరి కోరు, నిమ్మరసం చేర్చి ఫ్రిజ్‌లో పెట్టాలి. భోజనం తరువాత కానీ, సాయంత్రం కానీ ఈ లస్సీ తాగితే చాలా బాగుంటుంది.

## బాదం పాలు



### కావలసిన పదార్థాలు

చిక్కటిపాలు: అరలీటరు
బాదంపొడి: అరకప్పు
సుగంధపొడి: ఒక చెంచా
జీడిపప్పులు: పన్నెండు
పిస్తాపప్పు: పన్నెండు
కిస్‌మిస్: పన్నెండు
యాలకులు: ఐదు
పంచదార: ఒక కప్పు
పచ్చికొబ్బరి కోరు: రెండు చెంచాలు

### తయారుచేసే విధానం

పాలను కాచి కాసేపు సిమ్‌లోనే మరగనివ్వాలి. తరువాత ఇందులో పంచదార, బాదం పొడి, సుగంధ పొడి, జీడిపప్పు పలుకులు, పిస్తా పప్పులు, కిస్‌మిస్‌లు, పచ్చికొబ్బరి తురుము వేసి బాగా కలిపి దించేయాలి. ఈ మిశ్రమం చల్లారిన తరువాత ఫ్రిజ్‌లో ఉంచి చల్లచల్లగా బాదంపాలను సర్వ్ చేయాలి. వీటిని పిల్లలు ఎంతో ఇష్టంగా తాగుతారు. ఇందులో కొద్దిగా ఐస్‌క్రీమ్ వేసి సర్వ్ చేస్తే మరింత రుచిగా ఉంటుంది.

## సగ్గుబియ్యంతో..

### కావలసిన పదార్థాలు

సగ్గుబియ్యం: రెండు కప్పులు
పాలు: అరలీటరు
పంచదార: రెండు కప్పులు
యాలకులు: ఐదు
పచ్చికొబ్బరి కోరు: అరకప్పు

### తయారుచేసే విధానం

సగ్గుబియ్యాన్ని కడిగి నానబెట్టుకోవాలి. తరువాత సగ్గుబియ్యాన్ని ఉడికించుకోవాలి. ఇది చల్లారిన తరువాత ఇందులో పాలు, పంచదార, యాలకులు, పచ్చికొబ్బరి తురుము కలిపి ఈ మిశ్రమాన్ని ఫ్రిజ్‌లో ఉంచాలి. సాయంత్రం వేళ చల్లగా ఓ గ్లాసు సగ్గుబియ్యం పానీయాన్ని తాగితే శరీరంలోని వేడి తగ్గిపోతుంది. ఇదేవిధంగా పాలకు బదులు పెరుగును కూడా వాడవచ్చు. అయితే పెరుగు చేర్చినప్పుడు ఉప్పు వేసుకోవాల్సి ఉంటుంది.



## సబ్జా మజ్జిగ



### కావలసిన పదార్థాలు

సబ్జా గింజలు: కప్పు
పంచదార: అరకప్పు
దబ్బ ఆకులు: నాలుగు
ఉప్పు: చిటికెడు
మజ్జిగ: అరలీటరు
పచ్చికొబ్బరికోరు: రెండు చెంచాలు

### తయారుచేసే విధానం

సబ్జా గింజలను కడిగి నానబెట్టుకోవాలి. తరువాత ఒక్క ఉడుకు ఉడకనిచ్చి కిందకి దించి చల్లారనివ్వాలి. సబ్జా గింజల నీరు చల్లారిన తరువాత దీనికి మజ్జిగ, ఉప్పు, పంచదార, పచ్చికొబ్బరి కోరు, దబ్బ ఆకులు అన్నీ వేసి బాగా కలిపి ఫ్రిజ్‌లో పెట్టాలి. సాయంత్రం వేళ ఈ పానీయాన్ని తాగితే శరీరానికి చాలా మంచిది.

## పుదీనా కొబ్బరి నీళ్లు



### కావలసిన పదార్థాలు

కొబ్బరినీళ్లు: నాలుగు గ్లాసులు
నిమ్మరసం: నాలుగు చెంచాలు
గ్లూకోజ్: నాలుగు చెంచాలు
పంచదార: నాలుగు చెంచాలు
పుదీనా ఆకులు: అరకప్పు

### తయారుచేసే విధానం

ముందుగా కొబ్బరి నీళ్లను వడకట్టుకుని పెట్టుకోవాలి. ఇందులో గ్లూకోజ్, పంచదార, పుదీనా ఆకులను కలిపి ఫ్రిజ్‌లో పెట్టుకోవాలి. సర్వ్ చేసేముందు ఇందులో నిమ్మరసం వేసి బాగా కలిపి చల్లచల్లగా సర్వ్ చేసుకోవాలి. అంతే.. వేసవికాలంలో దాహం తీర్చే కొబ్బరి నీళ్ల పానీయం తయారు..

# పసుపు రంగు డ్రాగన్ ఫ్రూట్ తిన్నారా?

డ్రాగన్ ఫ్రూట్ తినడం ఆరోగ్యానికి మంచిది. ముఖ్యంగా పసుపు డ్రాగన్ ఫ్రూట్ బరువు తగ్గడానికి, మధుమేహాన్ని అదుపులో ఉంచడానికి కూడా సహాయపడుతుంది. డ్రాగన్ ఫ్రూట్ ఒక రుచికరమైన, ఆరోగ్యకరమైన పండు. మార్కెట్లో కాస్త ఖరీదైనప్పటికీ మధుమేహ వ్యాధిగ్రస్తులకు ఇది మంచిదని చెబుతున్నారు. సాధారణంగా మనం గులాబీ రంగు డ్రాగన్ ఫ్రూట్ తిని ఉంటాం. పసుపు డ్రాగన్ ఫ్రూట్ అత్యంత తియ్యగా ఉంటుంది. అంతేకాకుండా వివిధ ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంటుంది. పసుపు రంగు డ్రాగన్ పండు లోపల తెల్లటి గుజ్జు ఉంటుంది. ఇది పోషకాలు, యాంటీ ఆక్సిడెంట్లు, ఫైబర్‌తో నిండి ఉంటుంది. ఇది ఆహారంలో తప్పనిసరిగా చేర్చుకోవాలి.

**జీర్ణ ఆరోగ్యాన్ని ప్రోత్సహించడంలో..**

పసుపు డ్రాగన్ ఫ్రూట్‌లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది జీర్ణ ఆరోగ్యాన్ని ప్రోత్సహించడంలో సహాయపడుతుంది.



ఇది పేగు కదలికలను నియంత్రించడంలో సహాయపడుతుంది. మలబద్ధకం నుండి ఉపశమనం కలిగిస్తుంది. పేగు ఆరోగ్యానికి మద్దతు ఇస్తుంది. దాని కరిగే, కరగని ఫైబర్ కంటెంట్ కారణంగా జీర్ణక్రియ మెరుగుపడుతుంది. ఈ పండులో నీటి శాతం పుష్కలంగా ఉంటుంది. ముఖ్యంగా వేడి వాతావరణంలో హైడ్రేటెడ్‌గా ఉండటానికి ఇది ఒక అద్భుతమైన ఎంపిక. మిమ్మల్ని మీరు హైడ్రేటెడ్‌గా ఉంచుకోవడం వల్ల శక్తి స్థాయిలను నిర్వహించడానికి, అవయవ పనితీరుకు మద్దతు ఇవ్వడానికి, ఆరోగ్యకరమైన చర్మాన్ని ప్రోత్సహించడానికి సహాయపడుతుంది. పసుపు డ్రాగన్ ఫ్రూట్ తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ కలిగి ఉంటుంది. ఇది డయాబెటిస్ ఉన్నవారికి అనుకూలంగా ఉంటుంది. పండ్లలోని ఫైబర్ కంటెంట్ రక్తంలోకి చక్కెర శోషణను నెమ్మదిస్తుంది.

సమతుల్య ఆహారంలో దీన్ని చేర్చుకోవడం వల్ల రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు స్థిరంగా ఉంటాయి. పసుపు డ్రాగన్ ఫ్రూట్ విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లకు నిలయం. ఆరోగ్యకరమైన, మెరిసే చర్మానికి దోహదం చేస్తుంది. దీనిలోని నీటి శాతం చర్మాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచుతుంది. విటమిన్ సి కొల్లాజెన్ ఉత్పత్తిని ప్రేరేపిస్తుంది. చర్మాన్ని యవ్వనంగా కనిపించేలా చేస్తుంది. అలాగే యాంటీ ఆక్సిడెంట్లు UV కిరణాలు, కాలుష్యం వల్ల కలిగే నష్టం నుండి చర్మాన్ని రక్షిస్తాయి. బరువు తగ్గడాన్ని ప్రోత్సహించే పండ్ల కోసం చూస్తున్నట్లయితే పసుపు డ్రాగన్ పండు బెస్ట్. ఈ పండులో కేలరీలు తక్కువగా ఉంటాయి. ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది మిమ్మల్ని ఎక్కువసేపు కడుపు నిండినట్లు ఉంచడమే కాకుండా తరచుగా తినాలనే కోరికను కూడా తగ్గిస్తుంది.

# బెల్లీ ఫ్యాట్‌తో ప్రాణాంతక వ్యాధి..

సాధారణంగా ఊబకాయం అనేక వ్యాధులకు దారితీస్తుంది. దీనివల్ల రక్తపోటు, గుండెపోటు వచ్చే ప్రమాదాలు ఎక్కువగా ఉంటాయి. అయితే తాజా పరిశోధనల్లో మరో షాకింగ్ విషయం వెల్లడైంది. బొడ్డు చుట్టూ కొవ్వు పేరుకుపోవడం వల్ల క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని పరిశోధకులు చెబుతున్నారు. నేషనల్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ జర్నల్‌లో ఈ పరిశోధన ప్రచురించబడింది.

స్వీడిష్ ప్రజలపై పరిశోధన జరిగింది ఈ పరిశోధన కోసం 51 సంవత్సరాల వయస్సు గల 340,000 మంది స్వీడిష్ ప్రజల డేటాను విశ్లేషించారు. దీనిలో వారి బాడీ మాస్ ఇండెక్స్, నడుము చుట్టుకొలతను 14 సంవత్సరాల వరకు పరిశీలించారు. ఈ గణాంకాలను పోల్చి చూస్తే, 14 సంవత్సరాలలో 18,185 మందికి ఊబకాయం సంబంధిత క్యాన్సర్లు నిర్ధారణ అయినట్లు కనుగొనబడింది. ముఖ్యంగా పురుషులలో నడుము చుట్టుకొలత పెరిగే కొద్దీ క్యాన్సర్ వచ్చే ప్రమాదం పెరుగుతుంది. బెల్లిఫ్యాట్ 11 సెం.మీ పెరిగితే క్యాన్సర్ ప్రమాదం 25 శాతం పెరుగుతుంది. అదే సమయంలో, మహిళల్లో బెల్లి ఫ్యాట్ 12 సెం. పెరిగితే క్యాన్సర్ వచ్చే ప్రమాదం 13 శాతం ఉంటుందని అధ్యయనంలో తేలింది.



ఊబకాయం కారణంగా పెద్దప్రేగు క్యాన్సర్, కాలేయ క్యాన్సర్, పిత్తాశయం, ప్యాంక్రియాస్, అండాశయం, రొమ్ము, మెనింగియోమా, థైరాయిడ్ , అన్నవాహిక క్యాన్సర్, గ్యాస్ట్రిక్ క్యాన్సర్, మల్టిపుల్ మైలోమా వంటి క్యాన్సర్ల ప్రమాదం పెరుగుతుంది. చాలా మంది పురుషులలో బొడ్డు చుట్టూ కొవ్వు ఎక్కువగా పేరుకుపోతుంది.

# ఎంట్రీ ఇస్తున్న లెజెండ్ బ్యూటీ..



విలక్షణ పాత్రలతో బాలీవుడ్‌లో తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటి రాధికా ఆప్టే, దక్షిణాదిన కూడా కొన్ని గుర్తుండిపోయే సినిమాలు చేసింది. 'ధోని', 'కబాలి' వంటి చిత్రాలతో తమిళంలో, 'లయన్', 'లెజెండ్' సినిమాలతో తెలుగులో కనిపించిన ఆమె, 'లెజెండ్' తర్వాత మళ్లీ టాలీవుడ్‌కి దూరమైంది. ఇంతకాలం తెలుగు పరిశ్రమకు దూరంగా ఉన్న రాధికా, ఓ ఇంటర్వ్యూలో చెప్పిన అనుచిత వ్యాఖ్యలు కారణంగా సౌత్ సినిమాల్లో నటించడం మానేశారనే వార్తలు అప్పట్లో బాగా వైరల్ అయ్యాయి. దాంతో, ఆమెకు అవకాశాలే రాలేదో, లేక ఆమే దూరంగా ఉంటున్నారో అనే చర్చలు కూడా నడిచాయి. అయితే ఇప్పుడు తాజాగా, రాధికా మళ్లీ తెలుగులో ఒక పాన్ ఇండియా ప్రాజెక్ట్లో నటించబోతున్నారనే వార్తలు పరిశ్రమలో హాట్ టాపిక్‌గా మారాయి. పూరి జగన్నాథ్ దర్శకత్వంలో రూపొందే ఈ చిత్రంలో విజయ్ సేతుపతి హీరోగా నటించనున్నారు. ఇప్పటికే సీనియర్ నటి టబు ఓ కీలక పాత్రకు ఎంపికయ్యారు. అయితే ఆమె పాత్ర సేతుపతికి జోడిగా కాకుండా, ప్రత్యేకమైన క్యారెక్టర్ గా ఉండబోతుందని సమాచారం. సేతుపతికి జోడీగా మాత్రం రాధికా ఆప్టేని ఎంపిక చేసినట్టు తెలుస్తోంది. అయితే విజయ్ సేతుపతి, టబు, రాధికా ఒకే చిత్రంలో కనిపించబోతుండటంతో, ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొంటున్నాయి. కాస్టింగ్ అనౌన్స్ చేసి పూరి ముందుగానే ఆసక్తిని రేకెత్తించడంలో సక్సెస్ అయ్యాడనే చెప్పాలి. ఇక స్క్రిప్ట్, టేకింగ్ పరంగా కూడా పూరి తన మార్క్ చూపించగలిగితే, ఈ ప్రాజెక్ట్ ఆయనను మళ్లీ హిట్ ట్రాక్ ఎక్కిస్తుంది.ఈ సినిమా జూన్‌లో సెట్స్ మీదికి వెళ్లనుంది. ప్రస్తుతం నటీనటుల ఎంపిక, ప్రీ-ప్రొడక్షన్ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. పూరి, సేతుపతి, రాధికా కాంబినేషన్ కావడంతో సినిమాపై ఆసక్తి నెలకొంది.

## హిట్ 3 ట్రైలర్ ట్రెండింగ్



వాల్ పోస్టర్ బ్యానర్ నేచురల్ స్టార్ నాని నిర్మాతగా, హీరోగా తెరకెక్కిన మోస్ట్ అవైటెడ్ క్రైం థ్రిల్లర్ హిట్ 3. 'హిట్' ఫ్రాంచైజీ నుంచి వస్తున్న 3వ భాగం ఈ చిత్రం. అయితే హిట్, హిట్2 సినిమాలను మించి ఈ మూవీ ఉండబోతున్నట్లు తెలుస్తోంది. తాజాగా హిట్ 3 ట్రైలర్ రిలీజ్ చేయగా.. 24 గంటల్లోనే మిలియన్ల వ్యూస్ తో ఇంటర్ నెట్ లో దుమ్మురేపుతోంది. హిట్ 3 ట్రైలర్ 24 గంటల్లో 23మిలియన్ల వీక్షణాలను సంచలనాత్మక రికార్డు సృష్టించింది. RRR, బాహుబలి రికార్డులను సైతం బీట్ చేసి.. యూట్యూబ్ లో నెంబర్ 1 ట్రెండింగ్ గా కొనసాగుతోంది. ఆకర్షణీయమైన కథనం, మైండ్-బ్లోయింగ్ యాక్షన్ షాట్‌లతో ట్రైలర్ ఆసక్తికరంగా ఉంది. నాని స్క్రీన్ ప్రెజెన్స్ భయానకంగా, మునుపెన్నడూ చూడని విధంగా కనిపించింది. భయంకరమైన పోలీస్ అధికారిగా అదరగొట్టారు నాని. 'హిట్ 3' మే 1న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఇదిలా ఉంటే.. ఇటీవలే ఈ చిత్రం సెన్సార్ పూర్తి చేసుకోగా.. బోర్డు నుంచి 18+ సర్టిఫికెట్ పొందింది. కొన్ని సన్నివేశాల్లో బూతులు, రక్తపాతం, వాయిలెన్స్ ఉండడం వల్ల 18+ సర్టిఫికెట్ వచ్చింది. పిల్లలు, సున్నితమైన స్వభావం కలవారు ఈ చిత్రానికి దూరంగా ఉండాలి.

## అజిత్ ఎనర్జీ చూసి షాకయ్యా



టాలీవుడ్ యాక్టర్ సునీల్ తాజాగా తమిళ స్టార్ అజిత్ కుమార్‌తో కలిసి నటించిన గుడ్ బ్యాడ్ అగ్లీ సినిమాలో కీలక పాత్ర పోషించి ప్రేక్షకులను ఆశ్చర్యానికి గురి చేశారు. స్టైలిష్ గెటప్‌తో తనదైన పాత్రను చూపించి మల్టీ లెవెల్ టాలెంట్‌ను మరోసారి ప్రూవ్ చేసుకున్నారు. అధిక్ రవిచంద్రన్ దర్శకత్వం వహించిన ఈ యాక్షన్ థ్రిల్లర్ సినిమా ప్రేక్షకుల మన్ననలు పొందుతూ థియేటర్లలో ఘన విజయాన్ని నమోదు చేస్తోంది. ఈ సక్సెస్‌ను పురస్కరించుకొని బ్లాక్‌బస్టర్ సెలబ్రేషన్స్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో పాల్గొన్న సునీల్ అజిత్ గురించి ఎంతో ఆసక్తికర వ్యాఖ్యలు చేసారు. "అజిత్ ఎనర్జీ అసాధారణం. ఆయనలోని సింప్లిసిటీ చూసి నిజంగా ఆశ్చర్యపోయాను" అని పేర్కొన్నారు. తన అనుభవాన్ని గుర్తు చేసుకుంటూ, "ఒకసారి అజిత్ నేను రన్నింగ్ కు వెళ్తుండగా అయ్యన కూడా వస్తానని చెప్పారు. ఉదయం 4 గంటలకు ఆయనే స్వయంగా కారు నడుపుకుంటూ వచ్చారు. దాదాపు 9 కిలోమీటర్లు నడిచాం. తర్వాత మియాపూర్‌లో షూటింగ్ ఉండడంతో గంటన్నర డ్రైవ్ చేసి అక్కడికి వెళ్లాం. ఇంటర్వెల్ ఫైట్ సీన్ 27 మంది నటులతో సింగిల్ టేక్‌లో చేసిన విధానం అద్భుతం. రీఎంట్రీ షూట్ అయినప్పటికీ, ఎటువంటి డూప్‌లేకుండా తానే చేశారు. అజిత్ నుంచి నేర్చుకోవాల్సింది చాలా ఉంది. ఆయన నిజంగా ఒక లెజెండ్. భగవంతుడు ఆయనకు ఇంకా మంచి దీవెనలు ఇవ్వాలని కోరుకుంటున్నాను," అంటూ తన అనుభవాన్ని సునీల్ షేర్ చేసుకున్నారు. గుడ్ బ్యాడ్ అగ్లీ సినిమాలో అజిత్‌తో కలిసి త్రిష హీరోయిన్‌గా నటించగా, జీవీ ప్రకాశ్ సంగీతం అందించారు. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించిన ఈ చిత్రం విడుదలైన మూడు రోజుల్లోనే రూ. 100 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లు సాధించి సెన్సేషన్ సృష్టించింది. సస్పెన్స్, యాక్షన్, మాస్ అంశాలతో రూపొందిన ఈ సినిమా ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద విజయవంతంగా దూసుకెళ్తోంది.

## వాళ్లను అస్సలు పట్టించుకోను..



బాలీవుడ్ గ్లామర్ డివా మౌనీ రాయ్ తెలుగు ప్రేక్షకులకు కూడా పరిచయమైన పేరే... ముఖ్యంగా 'నాగినీ' సీరియల్ ద్వారా తెలుగువాళ్ల గుండెల్లో కూడా స్థానం సంపాదించుకుంది ఈ ముద్దుగుమ్మ. బాలీవుడ్‌లో ఎంతో యాక్టివ్‌గా ఉండే ఈ భామ, సోషల్ మీడియాలోనూ అందాల ఫోటోలతో ఎప్పుడూ టచ్‌లోనే ఉంటుంది.అయితే ఇటీవల మౌనీ కొన్ని ఫోటోలు, వీడియోలు ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేయగా, నెటిజన్లు ఆమెను ట్రోలింగ్ చేయడం ప్రారంభించారు. ప్లాస్టిక్ సర్జరీ చేసుకున్నదన్న వార్తలు వైరల్ కావడంతో ఆమె లుక్‌పై వివిధ రకాల వ్యాఖ్యలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో మౌనీ ముంబయిలో జరిగిన తన కొత్త చిత్రం 'ది భూత్నీ' ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో ట్రోల్స్‌పై ఘాటుగా స్పందించింది.'ట్రోలింగ్ చేసే వాళ్లను నేను అస్సలు పట్టించుకోను. అటువంటి కామెంట్స్‌ను చదవను కూడా. ప్రతి ఒక్కరూ తమ పని తాము చేసుకోవాలి. నేనూ ఎప్పుడూ నా పనిలో బిజీగా ఉంటాను. తెర వెనుక దాక్కుని ఇతరులను నిందించడం ఎవరికైనా సరదా అయితే వారు అలాగే ఉండొచ్చు. అలంటి వాటికి నేనేమి ఫీల్ అవ్వను," అంటూ ట్రోలర్స్‌కి కౌంటర్ ఇచ్చింది. ్రస్తుతం మౌనీ ప్రధాన పాత్రలో నటించిన 'ది భూత్నీ' అనే హారర్ యాక్షన్ కామెడీ చిత్రం విడుదలకు సిద్ధమవుతోంది. ఈ సినిమాలో ఆమె 'మొహబ్బత్' అనే దెయ్యం పాత్రలో కనిపించనుంది. సంజయ్ దత్, సన్నీ సింగ్, పాలక్ తివారీ, ఆసిఫ్ ఖాన్ తదితరులు ఇందులో ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ఏప్రిల్ 18న థియేటర్లలో విడుదల కానుంది. ఇదే రోజు అక్షయ్ కుమార్ నటించిన 'కేసరి 2' కూడా రిలీజ్ అవుతుండటంతో బాక్సాఫీస్ వద్ద రెండు చిత్రాల మధ్య ఆసక్తికర పోటీ నెలకొననుంది.

# దుబాయ్‌లో ఇద్దరు తెలంగాణ వాసుల దారుణ హత్య

■ విద్వేషంతో నరికి చంపిన పాకిస్తానీ
■ మృతుల్లో ఒకరిది నిర్మల్ జిల్లా, మరొకరిది జగిత్యాల జిల్లా
■ ఘటనలో నిజామాబాద్ జిల్లా వాసికి గాయాలు
■ అస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్న తోటి ఉద్యోగులు
■ విదేశాంగ అధికారులతో మాట్లాడిన కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్
■ మృతదేహాలను త్వరగా స్వదేశానికి తీసుకురావాలని బాధితుల వినతి





**నిర్మల్, ఏప్రిల్ 15 (ప్రభాత సమాచారం)**
పొట్టకూటి కోసం దుబాయ్ వలస వెళ్లిన ఇద్దరు తెలంగాణ వ్యక్తులు దారుణ హత్యకు గురయ్యారు. వీరు దుబాయ్‌లోని అల్యూజ్ ప్రాంతంలో మోడర్న్ బేకరీలో పనిచేస్తున్నారు. వీరితోపాటు అక్కడే పనిచేస్తున్న పాకిస్తాన్‌కు చెందిన వ్యక్తి వీరిని కత్తితో విచక్షణారహితంగా నరికి చంపాడు. మతవిద్వేషంతోనే వారిని చంపినట్లు అక్కడ ఉంటున్న తెలంగాణవాసులు చెప్పారు. బేకరీలో శుక్రవారం జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పాకిస్తానీ దాడిలో నిర్మల్ జిల్లాకు చెందిన అష్టపు ప్రేంసాగర్ (40), జగిత్యాల జిల్లాకు చెందిన శ్రీనివాస్ మరణించారు. ఈ సంఘటనలో నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌కు చెందిన దేగాం సాగర్‌కు గాయాలయ్యాయి. సాగర్‌ను తోటి ఉద్యోగులు ఆస్పత్రికి తరలించి అక్కడ చికిత్స అందిస్తున్నారు. దాడి ఘటనకు సంబంధించిన సమాచారాన్ని బయటకు చేరవేస్తే ఉద్యోగాల నుంచి తొలగిస్తామని యాజమాన్యం హెచ్చరించినట్లు వారి బంధువులు చెబుతున్నారు.

నిర్మల్ జిల్లా సోన్ మండలానికి చెందిన ప్రేంసాగర్ (40) ఇరవై ఏళ్లుగా దుబాయిలో పనిచేస్తున్నాడు. ఏడాదిన్నర క్రితం దుబాయ్‌లోని మోడర్న్ బేకరీలో మిషన్ ఆపరేట్ చేసే పనిలో చేరాడు. ప్రేంసాగర్‌కు తల్లి లక్ష్మి, భార్య ప్రమీల (35), కూతుళ్లు విజ్ఞశ్రీ (9), సహస్ర(2) ఉన్నారు. పదిరోజుల క్రితమే ప్రేంసాగర్ నాన్నమ్మ ముత్తమ్మ (90) చనిపోయారు. ఆమె పెద్దకర్మ చేసిన శుక్రవారం రోజే ప్రేంసాగర్ హత్యకు గురయ్యాడు. ప్రేంసాగర్ మృతి వార్తను ఆయన కుటుంబసభ్యులకు చెప్పలేదు. ప్రేంసాగర్ తన చిన్నకూతురు సహస్ర తల్లి కడుపులో ఉన్నప్పుడే దుబాయ్ వెళ్లాడు. తాను పుట్టినప్పటి నుంచి గ్రామానికి రాలేదు. బిడ్డను చూడకుండానే ఆయన తనువు చాలించడం స్థానికులను కలచివేస్తోంది. కాగా దుబాయ్‌లో మరణించిన జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం దమ్మన్నపేట గ్రామానికి చెందిన స్వర్గం శ్రీనివాస్ (42)కు భార్య మంజుల, ఇద్దరు కుమారులు, తల్లి ఉన్నారు. శ్రీనివాస్ మృతి విషయం ఆయన తల్లి రాజవ్వకు తెలియదు. ప్రేంసాగర్ కుటుంబానికి బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి అండగా నిలిచారు. మృతదేహాన్ని త్వరగా స్వదేశానికి తీసుకురావడంతోపాటు నిందితులపై కఠినచర్యలు తీసుకునేలా చూడాలని విదేశాంగ శాఖను కోరారు. ఈ మేరకు మహేశ్వర్ రెడ్డి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి లేఖ రాశారు. బాధితులకు అండగా ఉంటానని ఆయన భరోసా ఇచ్చారు.

**విదేశాంగ శాఖ మంత్రికి కిషన్ రెడ్డి లేఖ..**
ఇద్దరు తెలంగాణ వ్యక్తులను ఓ పాకిస్తానీ హత్య చేసిన ఘటనపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్‌కు లేఖ రాశారు. ఈ విషయంలో చొరవతీసుకుని వీలైనంత త్వరగా మృతదేహాలను స్వదేశానికి తీసుకురావడంలో సహకరించాలని కోరారు. దీనిపై వెంటనే స్పందించిన విదేశాంగ మంత్రి జైశంకర్ ఆదేశాలకు అనుగుణంగా దుబాయ్‌లోని భారత కాన్సులేట్ అధికారులు.. బుర్ దుబాయ్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి కేసు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఉద్దేశపూర్వక హత్యకేసుగా నమోదు చేశామని పోలీసులు చెప్పారు. ఇద్దరు కార్మికులు మరణించడంపై హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ విచారం వ్యక్తం చేశారు. భారత కాన్సులేట్ ద్వారా దుబాయ్ పోలీసులు ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు.

# లైన్ క్రాస్ చేయొద్దు..

■ ఎవరికి ఇష్టం వచ్చినట్టు వారు మాట్లాడితే ఊరుకోం..
■ పార్టీకి ఇబ్బంది కలిగిస్తే.. మీకే నష్టం ■ సోషల్ మీడియా వాడడం లేదు..
■ నెగిటివ్ ప్రచారం చేస్తుంటే ఏం చేస్తున్నారు ■ వీకెండ్ రాజకీయాలు వద్దు
■ మంత్రి పదవులపై అధిష్టానందే ఫైనల్ ■ ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్ క్లాస్



**కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్ గట్టి వార్నింగ్ ఇచ్చారు. మంగళవారం రాజధానిలో సీఎల్పీ సమావేశం జరిగింది. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎంపీలు హాజరయ్యారు. ఈ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్యేలకు క్లాస్ పీకినట్లు తెలుస్తోంది. ఒక్క ఎమ్మెల్యే కూడా సోషల్ మీడియాను వాడటం లేదని.. ప్రభుత్వంపై ప్రతిపక్షాలు దుష్ప్రచారం చేస్తుంటే ఎమ్మెల్యేలు ఏం చేస్తున్నారని మండిపడ్డారు. ఇకనైనా ఎమ్మెల్యేలు తీరు మార్చుకోవాలన్నారు. నేతలు ఇష్టమొచ్చినట్టు మాట్లాడితే సహించేది లేదని సీఎం స్పష్టం చేశారు.**

**(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీఎల్పీ సమావేశంలో సీరియస్ అయ్యారు. పార్టీ గీత దాటితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. శంషాబాద్‌లోని నోవాటెల్ హోటల్‌లో ఏర్పాటు చేసిన సీఎల్పీ సమావేశంలో సీఎం పార్టీ ఎంపీలు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీల ముందు మాట్లాడారు. పార్టీకి ఇబ్బంది కలిగిస్తే నేతలే ఇబ్బందులు ఎదుర్కొంటారని స్పష్టం చేశారు. పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడితే లాభం కంటే నష్టమే ఎక్కువ జరుగుతుందని తెలిపారు.

**ఎవరేం మాట్లాడినా ఉపయోగం లేదు..**
మంత్రివర్గ విస్తరణపై అధిష్ఠాన నిర్ణయమే ఫైనల్ అంటూ తన అభిప్రాయాన్ని స్పష్టం చేశారు. విస్తరణపై ఎవరేం మాట్లాడినా ఉపయోగంలేదన్నారు. జనంలోకి వెళ్లి ప్రభుత్వ పథకాల గురించి వివరించి ప్రభుత్వ ప్రతిష్ఠను పెంచాలన్నారు. ఈ సమావేశానికి పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు, ఎమ్మెల్సీలు ఎమ్మెల్యేలు, ఎంపీలు హాజరయ్యారు.

**సన్నబియ్యం పథకం ఒక అద్భుతం...**
ప్రజాప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పార్టీ నాయకులకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో ఎన్నో ఏళ్లుగా పరిష్కారం కాని కొన్ని సమస్యలకు తమ ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపిందని సీఎం పేర్కొన్నారు. సన్నబియ్యం పథకం ఒక అద్భుతమని ఆనాడు రూ.2 కిలో బియ్యంలా ఇప్పుడు సన్నబియ్యం పథకం శాశ్వతంగా గుర్తుండే పథకమని సీఎం వివరించారు. భూ భారతిని రైతులకు చేరవేయాలన్నారు. దేశంలోనే ఇందిరమ్మ ఇండ్ల పథకం ఆదర్శంగా నిలిచిందని క్షేత్ర స్థాయిలో నిజమైన లబ్ధిదారులకే అందాలని దీన్ని క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాలని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

**వారికి శాశ్వత పరిష్కారం చూపాం...**
కులగణన ద్వారా వందేళ్ల సమస్యను శాశ్వతంగా పకడ్బందీగా పరిష్కరించామన్న సీఎం విద్యా, ఉద్యోగ, రాజకీయాల్లో బలహీన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని బిల్లులు తీసుకొచ్చామని ఇది ప్రభుత్వ పారదర్శక పాలనకు నిదర్శనమని వెల్లడించారు. జటిలమైన ఎస్సీ ఉపకులాల వర్గీకరణ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపామని అందుకే వర్గీకరణ జరిగే వరకు ఒక్క ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వలేదని తెలిపారు.

**విష ప్రచారం చేస్తున్నారు...**
హెచ్‌సీయూ భూములపై ప్రతిపక్షం ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్‌తో ఒక అబద్ధపు ప్రచారం చేసిందని, ఈ ప్రచారాన్ని ప్రధాని మోదీ కూడా నమ్మి బుల్డోజర్లు పంపిస్తున్నారని మాట్లాడుతున్నారని రేవంత్ రెడ్డి విమర్శించారు. బీజేపీ, బీఆర్ఎస్ కలిసి ప్రజా ప్రభుత్వంపై విషప్రచారం చేస్తున్నాయని ఆరోపించారు. పార్టీ, ప్రభుత్వం ప్రతిష్ఠ పెరిగితేనే భవిష్యత్ ఉంటుందని మనం ఎంత మంచి చేసినా ప్రజల్లోకి తీసుకెళ్లకపోతే ప్రయోజనం ఉండదన్నారు. మళ్లీ గెలవాలంటే ఇప్పటి నుంచే ప్రజల్లోకి వెళ్లాలన్నారు. సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని వివరించారు.

**తెలంగాణ మోడల్‌పై చర్చ జరుగుతోంది...**
మీ నియోజకవర్గంలో ఏం కావాలో ఒక నివేదిక తయారు చేసుకోవాలని ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ఆ పనులను పూర్తి చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని స్పష్టం చేశారు. నిన్న మొన్నటి వరకు బండి సంజయ్, కిషన్ రెడ్డి మనపై విమర్శలు చేశారని ఇప్పుడు ఏకంగా ప్రధాని మోదీనే రంగంలోకి దిగారన్నారు. తెలంగాణ పథకాలతో ప్రధాని మోదీ ఉక్కిరి, బిక్కిరి అవుతున్నారని తెలిపారు. వర్గీకరణ మోదీకి గుదిబండగా మారిందన్నారు. దేశంలో తెలంగాణ మోడల్‌పై చర్చ జరుగుతోందని తెలిపారు. అందుకే తెలంగాణలో కాంగ్రెస్‌ను ఇబ్బంది పెట్టాలనే బీజేపీ, బీఆరెస్ ఒక్కటయ్యాయన్నారు. సన్న బియ్యం బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎందుకు ఇవ్వడం లేదో చెప్పాలని డిమాండ్ చేశారు. సన్న బియ్యం మన పథకం మన పేటెంట్, మన బ్రాండ్ అని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు.

## అడిషనల్ జడ్జిని కలిసిన పబ్లిక్ ప్రాసిక్యూటర్లు

**ఆదిలాబాద్, ఏప్రిల్ 15 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ జిల్లా ఫోక్సో కోర్టు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లుగా నియమితులైన సందర్భంగా మంగళవారం ఆదిలాబాద్ జిల్లా కోర్టులో జిల్లా అడిష నల్ జడ్జ్ డాక్టర్ పి శివప్రసాద్ ను న్యాయవాదులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా అడిషనల్ జడ్జి పబ్లిక్ ప్రాసిక్యూటర్స్‌గా నియమితులైన న్యాయవాదులకు నియామక పత్రాలను అందజేశారు. నియామక పత్రాలు అందుకున్న వారిలో ముసుకు రమణారెడ్డి, వి.సంజయ్ కుమార్, పి దయాకర్, రహీంలతో పాటు పలువురు న్యాయవాదులు బషీర్, గ్రహెష్, అజయ్ తదితరులు ఉన్నారు. ఇది ఇలా ఉంటే పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియామకమైన న్యాయవాది రహీం ను రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బొరంచు శ్రీకాంత్ రెడ్డి పలువర నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## సబ్ స్టేషన్ మంజూరు

**బోథ్, ఏప్రిల్ 15 (ప్రభాత సమాచారం)**
మండలంలోని పట్నాపూర్ గ్రామానికి 33/11 కేవీ సబ్ స్టేషన్ మంజూరైనట్లు అదిలాబాద్ ఎంపీ నగేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 7న ప్రతిపాదన లేఖను ఎన్పీడీసీ ఎల్ మేనేజింగ్ డైరెక్టర్ వరుణ్ రెడ్డికి అందించగా అట్టి ప్రతిపాదన మేరకు ఏప్రిల్ 9న రెండు కోట్ల 97 లక్షల 18 వేల రూపాయలతో మంజూరు ఉత్తర్వులు ఇవ్వడం జరిగిందని తెలిపారు. మండలంలోని పట్నాపూర్ పరిసర గ్రామాలు అయిన నిగిని, కంటే గామ, బారం గ్రామాలకు ఎన్నో రోజులుగాలో వోల్టేజ్‌తో రైతులు ఎంతో అవస్థలు పడుతున్నారని, సబ్ స్టేషన్ మంజూరు చేయడం వల్ల రైతులు, పరిసర గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ఎంపీ నగేష్‌కు కృతజతలు తెలిపారు.

## సర్సిల్క్ చౌరస్తాలో లారీ బోల్తా

**కాగజ్‌నగర్, ఏప్రిల్ 15 (ప్రభాత సమాచారం)**
కాగజ్‌నగర్ పట్టణంలోని పోలీస్ స్టేషన్ సమీపంలోని సర్సిల్క్ చౌరస్తా మలుపు వద్ద మంగళవారం పేపర్ లోడ్ తో వెళ్తున్న లారీ అదుపుతప్పి బోల్తా పడింది. ఆ సమయంలో వాహనాల రాకపోవడంతో పెనుప్రమాదం తప్పింది.



## యూడైస్ ప్లస్‌లో తప్పులుంటే సవరించుకోవాలి

**ఆదిలాబాద్, ఏప్రిల్ 15 (ప్రభాత సమాచారం)**
జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయుల యూడైస్ సమచారం నేటి నుంచి పరిశీలించడం జరుగుతుందని జిల్లా విద్యాశాఖ సెక్టోరల్ అధికారి నారాయణ తెలిపారు. మంగళవారం నుండి ఐదు రోజుల పాటు పరిశీలన జరుగుతోందన్నారు. ఆదిలాబాద్‌లోని ప్రభుత్వ పాఠశాలలో పర్యవేక్షించారు. ట్రైనీ ఉపాధ్యాయులు గుర్తించిన దోషాలను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు లాగిన్ ఉప యోగించి యూడైస్ పోర్టల్‌లో సవరించుకోవాలని సూచించారు.



## తీరనున్న తాగునీటి సమస్య

**తాండూర్, ఏప్రిల్ 15 (ప్రభాత సమాచారం)**
కార్మిక క్షేత్రమైన మాదారం టౌన్ షిప్‌లో మంచినీటి సమస్య తీరనున్నది. ఐబీ సమీపంలో మూత పడిన ఎంవికే -1 ఇంక్లెన్ వద్ద గల పంప్ హౌస్ నుంచి మాదారం టౌన్ షిప్‌లోని ఫిల్టర్ బెడ్ వరకు, అక్కడి నుంచి కార్మికుల క్వార్టర్ల కు సింగరేణి యజమాన్యం మంచినీటినీ సరఫరాను చేస్తోంది. గత కొంత కాలంగా పంప్ హౌస్ వద్ద గల పంపు మోటర్లు తరచూ కాలి పోతున్నాయి. దీంతో మంచినీటి సరఫరా నిలిచి కార్మిక, కార్మికేతర కుటుంబాలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. పంపు మోటార్లు మరమ్మతులు చేసే వరకు సింగరేణి అధికారులు ట్యాంకర్ ద్వారా మంచినీటిని సరఫరా చేసిన, కార్మిక కుటుంబాలకు మంచినీరు ఇతర అవసరాల కోసం సరిపోక నానా ఇబ్బందులు పడుతున్నారు. మాదారం టౌన్ షిప్‌లో తరచు ఏర్పడుతున్న మంచినీటి ఎద్దడి సమస్యపై గత నెలలో గోలేటి కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన స్ట్రక్చర్ కమిటీ మీటింగ్‌లో బెల్లంపల్లి ఏరియా జీఎం విజయభాస్కర్ రెడ్డి దృష్టికి ఏఐటీయూసీ బ్రాంచ్ ఉపాధ్యక్షులు మొగిలి, కార్యదర్శి తిరుపతి, సభ్యులు తీసుకెళ్లారు. పాత పంపు మోటర్ల స్థానంలో వెంటనే కొత్తవి ఏర్పాటు చేయాలని, వేసవికాలంలో కార్మిక, కార్మికేతర కుటుంబాలకు మంచినీటికి ఇబ్బంది లేకుండా సరఫరా చేయాలని విజ్ఞప్తి చేశారు. దీంతో జీఎం స్పందించి కొత్త పంపు మోటార్ల కొనుగోలు చేసి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. దీంతో సుమారు రూ.23.70 లక్షలతో రెండు కొత్త పంపు మోటార్లను అధికారులు కొనుగోలు చేశారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు జిల్లా జట్టు ఎంపిక



**ఆసిఫాబాద్, ఏప్రిల్ 15 (ప్రభాత సమాచారం)**

రాష్ట్రస్థాయి సీనియర్ మహిళ హ్యాండ్ బాల్ ఛాంపియన్ షిప్ క్రీడల్లో పాల్గొనేందుకు మంగళవారం జిల్లా కేంద్రంలోని గిరిజన ఆదర్శ క్రీడా పాఠశాలలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా జట్టు ఎంపిక పోటీలను అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కనపర్తి రమేష్, ఆశ్రమ పాఠశాల క్రీడా అధికారి బండ మీనా రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నాలుగు జిల్లాల నుండి 80 మంది క్రీడాకారులు పాల్గొనగా ఎంపిక పోటీల్లో క్రీడా నైపుణ్యం కనబరిచిన 20 మంది క్రీడాకారులను జట్టుకు ఎంపిక చేసినట్లు తెలిపారు. ఎంపికైన వారికి ఈ నెల 18వ తేదీ నుండి కోచింగ్ ఇవ్వడం జరుగుతుందన్నారు. మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలో ఈ నెల 28, 29, 30 తేదీలలో జరగనున్న 54వ తెలంగాణ రాష్ట్ర స్థాయి సీనియర్ విభాగం పోటీల్లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా తరఫున ఎంపికైన జట్టు ప్రాతినిత్యం వహించనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ సి ఎం ఓ ఉద్ధవ్, పాఠశాల హెడ్మాస్టర్ జంగు, కోచ్ లు అరవింద్, రవి, రాకేష్, సాయి, సంజీవ్, సాగర్, సీనియర్ క్రీడాకారుడు ప్రవీణ్, మాన్విత్ పాల్గొన్నారు.



### చాకచక్యంగా వ్యవహరించి

## దొంగను పట్టుకున్న పోలీసులు

**ఆసిఫాబాద్, ఏప్రిల్ 15 (ప్రభాత సమాచారం)**

జిల్లా కేంద్రంలో మంగళవారం స్కూటీ డిక్కీ నుండి నగదు దొంగలించిన వ్యక్తిని కేవలం 40 నిమిషాలలో పోలీసులు దొంగను చాకచక్యంగా పట్టుకొని శభాష్ అనిపించుకున్నారు. సీఐ రవీందర్ తెలిపిన వివరాల ప్రకారం... జిల్లా కేంద్రానికి చెందిన మీర్ అలీ గాంధీ చౌక్ వద్ద స్కూటీ పార్కింగ్ చేశాడు. స్కూటీ డిక్కీలో ఉన్న 36 వేల రూపాయల నగదును గుర్తుతెలియని వ్యక్తి దొంగలించి పారిపోయాడు. వెంటనే బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయగా సిఐ ఆధ్వర్యంలో బ్లూ కోర్టు సిబ్బంది తిరుపతి, సాగర్ చోరీ జరిగిన ప్రదేశాన్ని సందర్శించి ఆ ప్రాంతంలోని సీసీ కెమెరాలు పరిశీలించారు. సీసీ ఫుటేజీల ఆధారంగా దొంగను గుర్తించి కేవలం 40 నిమిషాల వ్యవధిలో దొంగను పట్టుకోవడంతో పాటు అతని వద్ద ఉన్న 36 వేల రూపాయలను స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. దొంగను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన సిఐ రవీందర్, ఎస్సై అంజయ్య, బ్లూ కోర్టు సిబ్బంది సాగర్ తిరుపతిని ఎస్పీ డివి శ్రీనివాస రావు, ఏఎస్పి చిత్తరంజన్ అభినందించారు.

## గంజాయి కేసులో ఇద్దరు రిమాండ్



**బోథ్, ఏప్రిల్ 15 (ప్రభాత సమాచారం)**

గంజాయి కేసులో పట్టుబడిన పాత నేరస్తులను మంగళవారం రిమాండ్ కు తరలించినట్లు సీఐ వెంకటేశ్వర్ రావు తెలిపారు. గత సెప్టెంబర్ లో మర్లపెల్లి లోని సిరిసే వంశీకి ఐదు కిలోల గంజాయి సరఫరా చేసిన కేసులోని నిందితులైన బుర్కులే నాందేవ్, గోధుమలే మారుతి అను నిందితులు బోథ్ బస్టాండ్‌లో సంచరిస్తున్న క్రమంలో విశ్వసనీయ సమాచార మేరకు పట్టుకున్నామని తెలిపారు. గంజాయి అమ్మిన, నిల్వ ఉంచిన, సాగు చేసిన చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. సమావేశంలో ఎస్సై ప్రవీణ్ కుమార్ సిబ్బంది ఉన్నారు.

### ముగిసిన పదవ తరగతి

## మూల్యాంకనం

**నిర్మల్, ఏప్రిల్ 15 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లాకేంద్రంలో ఈ నెల 7 వ తేదీ మంచి 15వ తేదీ వరకు నిర్వహించిన పదో తరగతి జవాబు పత్రాల మూల్యాంకనం ప్రశాంతం గా ముగిసిందని జిల్లా విద్యాధికారి రామారావు తెలి పారు. జిల్లాకేంద్రంలో మంగళవారం ఆయన మాట్లాడారు. మూల్యాంకన కేంద్రంలో అందరి సహకారంతో ఉపాధ్యాయులకు ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. నిర్మల్ జిల్లాకు కేటాయించిన 1,27,896 జవాబు పత్రాలు మూల్యాంకనం చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ క్యాంప్ అధికారులు ముదారపు పరమేశ్వర్, వైవి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దేశీదారు తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్



**ఆదిలాబాద్, ఏప్రిల్ 15 (ప్రభాత సమాచారం)**

మహారాష్ట్రలోని చనాక నుంచి ఆదిలాబాద్ రూరల్ మండలంలోని భీంసరి గ్రామానికి అక్రమంగా దేశిదారును తరలిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసినట్టు ఆదిలాబాద్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ సీఐ రేండ్ల విజేందర్ తెలిపారు. ఆదిలాబాద్ రూరల్ మండలంలోని భీంసరి గ్రామానికి చెందిన అలిశెట్టి అభిలాష్ మహారాష్ట్రలోని చనాక గ్రామం నుంచి మోటార్ సైకిల్ పై దేశిదారు మద్యం సీసాలను తీసుకొని వస్తూ గ్రామ శివారు ప్రాంతంలో పట్టుబడ్డారని తెలిపారు. సదరు వ్యక్తిని అరెస్టు చేయడంతో పాటు అతని వద్ద ఉన్న (500) 90 ఎంఎల్ పరిమాణం గల దేశిదారు సీసాలను, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నా మన్నారు. దీని విలువ రూ. 18 వేలు ఉంటుందని పేర్కొన్నారు. అయితే ఎవరైనా దేశిదారు, నాటుసారా విక్రయాలు చేయడం చట్ట వ్యతిరేకమని, అలాంటి కార్యకలాపాలకు పాల్పడితే లక్ష రూపాయల జరిమా నాతో పాటు పీడీ యాక్టు కూడా నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ దాడులలో ఎక్సైజ్ సిబ్బంది సుధాం, తానాజీ, హనుమంతు, ధనాజ్ శ్రీధర్ ఉన్నారు.

## కేంద్రం ఆమోదించకపోతే ఉద్యమానికి సిద్ధం కావాలి



**- జాజుల శ్రీనివాస్ గౌడ్..**
**- వచ్చే నెలలో హైదరాబాద్ నగరంలో జాతీయ ప్లీనరీ**

**ఆదిలాబాద్, ఏప్రిల్ 15 (ప్రభాత సమాచారం)**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లును కేంద్రం ఆమోదించకపోతే బీసీ సంఘాల నాయకులు ఐక్యంగా దేశవ్యాప్త ఉద్యమానికి సిద్ధం కావాలని బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. మంగళవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని బీసీ భవన్ లో బీసీల భవిష్యత్తు కార్యాచరణ పై నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన మాట ప్రకారం బీసీలకు 42% రిజర్వేషన్లను ఆమోదించిందని తెలిపారు. అయితే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం బీసీలలో 10% ముస్లిం రిజర్వేషన్లు కలపడాన్ని సాకుగా చూపి మత ప్రాతిపదికన బిల్లును ఆమోదించేది లేదని సన్నాయి నొక్కులు నొక్కుతు న్నారని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో బీసీల రిజర్వేషన్ బిల్లును సవరించి రాష్ట్రపతి ఆమోదముద్ర పొందేల చూడాలని డిమాండ్ చేశారు. ఇప్పటికీ ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లతో బీసీలకు తీరని అన్యాయం జరిగిన విషయాన్ని గుర్తు చేశారు. రాష్ట్రంలో కులగణన ద్వారా 56% బీసీలు ఉన్నట్టు లెక్క తేలిందని, పేద వర్గాల వారందరికీ తమిళనాడు తరహాలో బీసీలకు రిజర్వేషన్లు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో బీసీ వర్గంలో 136 కులాలు ఉన్నాయని, ఆర్థిక సామాజిక రంగాల్లో వెనుకబడి మాట్లాడుతున్న జాజుల శ్రీనివాస్ గౌడ్.. పేదరికం అనుభవిస్తున్నారని, తెలియజేశారు 9% అగ్రవ ర్ణాలు ఉన్న రాష్ట్రంలో 10 శాతం రిజర్వేషన్లు కట్టబెట్టడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. బీసీలు కూడా హక్కుల సాధన కోసం పోరాటాన్ని ఉదృతం చేస్తామని అన్నారు. విద్య ఉద్యోగ రంగాల్లోనూ రిజర్వేషన్లు పెంచాల్సిన అవసరం ఉందని, అందుకు వచ్చే నెలలో హైదరాబాదులో జాతీయ ప్లీనరీ నిర్వహిస్తున్నామని అన్నారు. 29 రాష్ట్రాల నుంచి వెయ్యి మంది ప్రతినిధులు హాజరవుతున్నారని పేర్కొన్నారు. 10 లక్షల మంది జన సమీకరణ చేసి, ధర్మ యుద్ధభేరి కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ రౌండ్ టేబు ల్ సమావేశంలో బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు చిక్కాల ద త్తు, ప్రధాన కార్యదర్శి కళాల శ్రీనివాస్, నాయకులు సామల ప్రశాంత్, మేకల అశోక్, కాసర్ల శ్రీనివాస్, సలేందర్ శివయ్య, నవీన్ యాదవ్, గన్నోజి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి

**ఆదిలాబాద్, ఏప్రిల్ 15 (ప్రభాత సమాచారం)**

అనుకోకుండా వివిధ కారణాలతో జరిగే అగ్ని ప్రమాదాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వాటి నివారణ కోసం తీసుకునే చర్యల పట్ల అవగాహన కూడా కలిగి ఉండాలని అగ్నిమాపక శాఖ ఫైర్ మాన్ జైతురాం అన్నారు. అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా మంగళవారం స్థానిక రైల్వే స్టేషన్ ఆవరణ లో అగ్నిమాపక సిబ్బంది నీటితో విన్యాసాలు చేసి ప్రజలను ఆహ్లాదపరిచారు. ఈ సందర్భంగా అగ్ని ప్రమాదాలను ఏ విధంగా అరికట్టాలో ప్రజలకు ఈ విన్యాసాల ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా ఫైర్ మాన్ జైతురామ్ మాట్లాడుతూ ఈనెల 20 వరకు వారోత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎక్కడైనా అగ్ని ప్రమాదాలు సంభవిస్తే వెంటనే అగ్నిమాపక శాఖ అధికారులకు సమాచారం అందించాలన్నారు. కార్యక్రమంలో సిబ్బంది ఎస్ దాని, రైల్వే ఎస్సై వినోద్ ఉన్నారు.



## పోహకాహారం తీసుకోవాలి

**మంచిర్యాల, ఏప్రిల్ 15 (ప్రభాత సమాచారం)**

చిన్నారుల ఎదుగుదల కోసం ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం ఇవ్వాలని అంగన్వాడి సూపర్వైజర్ కోరారు. పోషణ పక్షోత్సవాలలో భాగంగా పట్టణంలోని అరకలవాడ-2 అంగన్వాడి కేంద్రంలో పిల్లల ఎదుగుదల గురించి అవగాహన కల్పించారు. అనంతరం గర్భిణీలకు, పిల్లలకు పౌష్టికాహారం గురించి, పోషక విలువల గురించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడి సూపర్ వైజర్ ఎల్ జ్యోతి, ఏఎన్ఎం సరిత, ఐకెపి ఆర్పీలు సునీత, స్వాతి, అంగన్ వాడి టీచర్ పి సురేఖ, ఏఎల్ఎంఎస్ కమిటీ సభ్యులు నాగమణి, రజిత, విజయ, నాయకురాలు గౌరీ, తదితరులు పాల్గొన్నారు.

## డివైడర్‌ను ఢీకొన్న లారీ

**తాండూర్, ఏప్రిల్ 15 (ప్రభాత సమాచారం)**

మండలంలోని బోయపల్లి సమీపం లోని ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద డివైడర్ ను మంగళవారం లారీ ఢీకొంది. మహారాష్ట్ర నుండి జగిత్యాల వైపు లారీ వెళ్తుండగా డ్రైవర్ నిర్లక్ష్యం వలన డివైడర్ ను ఢీకొ ట్టింది. ఈ ప్రమాదంలో రైలింగ్, లారీ ముందు భాగం ధ్వంసం కాగా, ప్రమాదంలో ఎవరికి ఎలాంటి గాయాలు కాకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు.

### మిషన్ భగీరథ

## నీరు రావడం లేదు

**కుభీర్, ఏప్రిల్ 15 (ప్రభాత సమాచారం)**

మండలంలోని బెల్గాం తండా-2లో గత మూడు రోజుల నుండి భగీరథ నీరు రావడం లేదు. స్థానిక గ్రామపంచాయతీ కార్యదర్శి ముజాహిద్ స్పందించి ప్రైవేట్ బోరు నుంచి పంచాయతీ వాటర్ ట్యాంకర్ ద్వారా నీరు అందించి ప్రజల దాహార్తి తీర్చారు. వారు మాట్లాడుతూ మిషన్ భగీరథ మోటర్ చెడిపోవడం వలన నీరు రాలేక పోయాయని చెప్పారు. అధికారుల దృష్టికి తీసుకువెళ్లామని త్వరలో రిపేర్ చేయిస్తామని తెలిపారు.



# భూ భారతితో భూ సమస్యలకు చెక్





**నిర్మల్, ఏప్రిల్ 15 (ప్రభాత సమాచారం)**

- అటవీ కన్జర్వేషన్ చట్టం ప్రకారమే భూ బదలాయింపులు చేపట్టాలి
- 17 నుంచి అమలు కానున్న భూ భారతి
- భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ గ్రామసభలు, ఫిర్యాదుల స్వీకరణ
- ధరణిలో పరిష్కారం కానీ సమస్యలు భూ భారతిలో పరిష్కారమయ్యే ఛాన్స్
- నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

జిల్లాలో అభివృద్ధి పనుల నిర్వహణలో అటవీ భూముల వినియోగానికి సంబంధించి ఫారెస్ట్ కన్జర్వేషన్ చట్టం మేరకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఫారెస్ట్ కన్జర్వేషన్ చట్టంపై సంబంధిత శాఖల అధికారులతో ఆమె వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అటవీ భూములపై చేపట్టే అభివృద్ధి పనులకు పరివేశ్ పోర్టల్ ద్వారా అనుమతులు పొందాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా స్థాయిలోనే మంజూరు చేసి, అభివృద్ధి కార్యక్రమాలు ఆపకుండా కొనసాగేలా చూడాలని అటవీ అధికారులకు సూచించారు. అటవీ భూముల్లో రోడ్లు, విద్యుత్ స్తంభాలు, ప్రాజెక్టులు, పంచాయతీ భవనాలు తదితర నిర్మాణాల కోసం తప్పనిసరిగా పరివేశ్ పోర్టల్‌లో దరఖాస్తు చేయాలని తెలిపారు. ఒకవేళ ప్రతిపాదిత ప్రాజెక్టు టైగర్ రిజర్వ్ జోన్‌లో ఉంటే కేంద్ర, రాష్ట్ర వైల్డ్ లైఫ్ అధికారుల అనుమతి కూడా తీసుకోవాల్సి ఉంటుందని వివరించారు. జిల్లాలో అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయడానికి అటవీ శాఖ రెవెన్యూ, విద్యుత్, ఇంజనీరింగ్ శాఖలతో సమన్వయంగా పని చేయాలన్నారు. అనంతరం పరివేశ్ పోర్టల్ గురించి అధికారులకు అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, డీఎఫ్ఓ నాగినిబాను, ఆర్డీఓలు రత్నకళ్యాణి, కోమల్ రెడ్డి, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి, ఇరిగేషన్ శాఖల అధికారులు, తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

# క్యాతన్‌పల్లిలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



**మంచిర్యాల, ఏప్రిల్ 15 (ప్రభాత సమాచారం)**

క్యాతన్‌పల్లి పుర కార్యాలయంలో మంగళవారం కలెక్టర్ కుమార్ దీపక్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తుల ప్రక్రియ, రిజిస్టర్లను పరిశీలించారు. మున్సిపాలిటీలో చేపట్టిన అభివృద్ధి పనులను అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అన్నారు. అనంతరం ఆయన పుర కమిషనర్ తో మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా అర్హులైన నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించే విదంగా లబ్దిదారులను పారదర్శకంగా ఎంపిక చేయాలని సూచించారు. ఎండలు పెరుగుతున్న నేపథ్యంలో మిషన్ భగీరథ నల్లా కనెక్షన్ ద్వారా ప్రతి వార్డు, ప్రతి ఇంటికి సురక్షితమైన త్రాగునీటి నిరంతరాయంగా అందించాలని అన్నారు. పారిశుధ్య నిర్వహణ పకడ్బంధీగా చేపట్టాలని తడి, పొడి చెత్తలను వేర్వేరుగా సేకరించి డంపింగ్ యార్డుకు తరలించాలని తెలిపారు.

# బడుగుల రాజ్యాధికారం కోసం పోరు

## 'మా భూమి రథయాత్ర' ప్రారంభోత్సవంలో డాక్టర్ విశారదన్ మహరాజ్




**ఆదిలాబాద్, ఏప్రిల్ 15 (ప్రభాత సమాచారం)**

బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల రాజ్యాధికారమే లక్ష్యంగా లక్ష కిలో మీటర్ల 'మా భూమి రథయాత్ర'ను ప్రారంభించడం జరుగుతుందని ధర్మ సమాజ్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ విశారదన్ మహరాజ్ అన్నారు. రెడ్డి, రావ్‌లు నిర్వహించే సభలకు బడుగు బలహీ న వర్గాలు వెళ్తారు కానీ, అదే బడుగు బలహీన వర్గాలు నిర్వహించే సభలకు రెడ్డిలు, రావులు ఎందుకు రారని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఆదిలాబాద్‌లోని మల్టీ పర్పస్ గ్రౌండ్‌లో సోమవారం రాత్రి నిర్వహించిన సభలో ఆయన పాల్గొన్నారు. ముందుగా అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్‌తో పాటు బడుగు బలహీన వర్గాల మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విశారదన్ మాట్లాడుతూ ఎంతో మంది బడుగుల ప్రాణాలు అర్పిస్తే వచ్చిన తెలంగాణను తీసుకెళ్లి రెడ్డి, రావులకు అప్పగించారని ధ్వజమెత్తారు. బలహీన వర్గాల రాజ్యాధికారంను తీసుకురావడమే అంబేద్కర్‌కు నిజమైన నివాళులర్పించిన వారమవుతామన్నారు. కార్యక్రమంలో బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్, ప్రొఫెసర్లు రామయ్య యాదవ్, కుమారస్వామి, చంద్రయ్య, బీసీ సంఘాల నేతలు, ధర్మసమాజ్ పార్టీ రాష్ట్ర నేతలు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను

ప్రభాత సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ప్రభాత సమాచారం తెలుగు దినపత్రికకు ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పని చేయుటకు జిల్లాల వారిగా సాఫ్ట్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారిగా ఆర్సీ ఇన్‌చార్జీలు, మండలాల వారిగా విలేకరులు కావలెను.

ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి

9440977660, 9110718194

PRABHATHASAMACHARAM.COM
TELANGANA TELUGU DAILY

# బాబాపూర్ గ్రామానికి బస్ ప్రారంభం



**చింతలమానేపల్లి, ఏప్రిల్ 15 (ప్రభాత సమాచారం)**

కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా చింతలమానేపల్లి మండలం బాబాపూర్ గ్రామానికి గత కొంత కాలంగా ఆర్టీసీ బస్సు సౌకర్యం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.. ఈ విషయాన్ని బాబాపూర్ గ్రామస్థులు స్థానిక ఎస్సై నరేష్ దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో స్పందించిన ఆయన ఆసిఫాబాద్ డిపో మేనేజర్‌తో మాట్లాడి కౌటాల మండలం నుంచి రవీంద్రనగర్ మీదుగా బాబాపూర్–బూరెపల్లి కోర్చిని గ్రామాలకు బస్ సౌకర్యం కోసం కృషి చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ నరేష్ చేతుల మీదుగా పచ్చ జెండా ఊపి బస్సును ప్రారంభించారు. పోలీసుల చోరువతో తమ గ్రామాలకు దశాబ్దాల కళ నెరవేరిందని బాబాపూర్ బూరెపల్లి గ్రామస్తులు ఆసిఫాబాద్ డిపో మేనేజర్‌కు, ఎస్సైకి కృతజ్ఞతలు తెలిపారు.



# జొన్నల కొనుగోళ్లకు గ్రీన్ సిగ్నల్

- మద్దతు ధరతో కొనుగోలు చేయాలి
- ఆదిలాబాద్ జిల్లాలో 13 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు
- ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, ఏప్రిల్ 15 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వ మద్దతు ధరతో రైతుల దగ్గర నుంచి జొన్నలు కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అనుబంధ శాఖల అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ మద్ద తు ధర రూ.3771 క్వింటల్ తో జొన్నల సేకరణ, కొనుగో లులో ప్రాథమిక వ్యవసాయ సంఘాలు, మార్క్ ఫెడ్, పర్యవే క్షణ అధికారులు జిల్లా మార్కెటింగ్, వ్యవసాయ, సహకార అధికారులు మార్కెట్ కమిటీ సెక్రెటరీ రాష్ట్ర కేంద్ర గిడ్డంగి సంస్థవారి ఎదుర్కుంటున్న సమస్యలు వాటి పరిష్కారం పై చర్చించారు. కాగా ఆదిలాబాద్, జైనథ్, బేల, తాంసీ, ఇచ్చోడ, నేరడిగొండ, బోథ్, ధన్నూర్, సిరికొండ, ఇంద్రవెల్లి, షాంపూర్, హస్నాపూర్, నార్నూర్‌లలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలోసబ్ కలెక్టర్, ఉట్నూర్ రెవెన్యూ డివిజన్, ఆదిలాబాద్ అధికారులు, జిల్లా బార్డర్ చెక్ పోస్ట్ లు మార్కెటింగ్ శాఖ, రెవెన్యూ శాఖ, పోలీసు శాఖ ద్వారా విజిలెన్స్ టీమ్ ఏర్పాటు చేసి సరిహద్దు రాష్ట్రల నుంచి అక్రమంగా జొన్న సరుకు రాకుండా అరికట్టాలని కలెక్టర్ ఆదేశించారు. జొన్నల కొనుగోలులో రైతులకి ఎటువంటి ఇబ్బంది లేకుండా సమన్వయముగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి కొనుగోలు చేపట్టాలన్నారు. జిల్లాలోని ప్రతి జొన్న రైతుకు మద్దతు ధర పొందే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.

